# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 29-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:82 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## పద్మశ్రీ' నా బాధ్యతను పెంచింది

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందుకోవడం తనకు గర్వకారణమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఈ అవార్డును తాను నడిపిన ఉద్యమాలకు లభించిన విశిష్ట గుర్తింపుగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంద కృష్ణ మాదిగ

## రామ్ చరణ్, త్రివిక్రమ్ కాంబోలో మూవీ..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతుందనే వార్త ప్రస్తుతం నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఈ వార్త సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇది 2026 మార్చి 27న విడుదల కానుంది. ఈ సినిమా పూర్తైన తర్వాత త్రివిక్రమ్ తో మూవీ ఉంటుందని టాలీవుడ్ టాక్.

# జూన్ 5న కమిషన్ ముందుకు కేసీఆర్



-రిటైర్డ్ ఇంజనీర్లు, న్యాయ నిపుణులతో కేసీఆర్ చర్చలు
-ఇప్పటికే కేటీఆర్, హరీశ్‌రావుతో సమావేశమైన కేసీఆర్
- జూన్ 9న విచారణకు హాజరుకానున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,మే28,(నిజం చెపుతాం) కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన ఘటనపై జరుగుతున్న విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హాజరు కావాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించుకున్నారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన మంచు విష్ణు




-ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు
-ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు
- తదుపరి విచారణ జులై 15కి వాయిదా

హైదరాబాద్,మే28,(నిజం చెపుతాం) సినీ నటుడు మంచు విష్ణు తనపై 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో నమోదైన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కేసును రద్దు చేయాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది. 2019 సాధారణ ఎన్నికల సందర్భంగా మంచు విష్ణు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనపై కేసు నమోదైంది. ఈ ఆరోపణల నుంచి తనను విముక్తుడిని చేయాలని అభ్యర్థిస్తూ మంచు విష్ణు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## అమెరికాలో కరోనా కొత్త వేరియంట్ కలకలం..

- న్యూయార్క్ సహా పలు రాష్ట్రాల్లో కేసులు నమోదు చేసిన సీడీసీ
- వేగంగా వ్యాప్తి చెందుతున్నా, తీవ్ర అనారోగ్యం కలిగించకపోవచ్చని నిపుణుల అంచనా
- చైనా, హాంగ్‌కాంగ్‌లలో ఆసుపత్రి చేరికలు పెంచిన ఈ వేరియంట్



## హైదరాబాద్‌లో ప్రపంచ సుందరి 2025 ఫైనల్స్

- వచ్చే ఆదివారం హైటెక్స్‌లో తుది ఘట్టం
- 120 దేశాల్లో సోనీ టీవీలో లైవ్ టెలికాస్ట్
- తెలంగాణ సంస్కృతి, పర్యాటకంపై గంట ప్రచారం
- సీఎం, మంత్రులు, సినీ ప్రముఖుల హాజరు





# అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే రిజర్వేషన్లు

- "చాలామంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు, చదువు మాత్రమే.

- ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్సేనని వ్యాఖ్య
-చదువుతోనే ఉన్నత శిఖరాలు సాధ్యమన్న రేవంత్ రెడ్డి
- గత ప్రభుత్వం పేదలకు ఉద్యోగాలు ఇవ్వలేదని సీఎం విమర్శ
-ఉద్యోగ నియామకాలపై కుట్రలు జరుగుతున్నాయని ఆరోపణ
- రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగానే రాష్ట్రంలో రిజర్వేషన్లను
- ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే28,(నిజం చెపుతాం) రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగానే రాష్ట్రంలో రిజర్వేషన్లను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో జరిగిన గురుకుల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు.చదువుకు ఉన్న ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, "చాలామంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు, చదువు మాత్రమే.ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది" అని సీఎం అన్నారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలు, అసమానతలను నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కోఠిలోని మహిళా కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి గౌరవించుకున్నామని గుర్తుచేశారు.

## కేసీఆర్‌తో మరోసారి భేటీ అయిన హరీశ్ రావు

- కేసీఆర్, హరీశ్ లకు కాళేశ్వరం నోటీసులు
- పీసీ ఘోష్ కమిషన్ నోటీసులపై చర్చించిన నేతలు
- విచారణకు వెళ్లాలా? న్యాయ పోరాటం చేయాలా? - అనే దానిపై సమాలోచనలు



## టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

- మహానాడులో ఏకగ్రీవంగా ఎన్నిక
- ఇప్పటికే 30 ఏళ్లుగా అదే పదవిలో చంద్రబాబు
- మరో రెండేళ్ల పాటు ఆయనే అధ్యక్షుడు





## తెలంగాణ కాంగ్రెస్‌పై మీనాక్షి నటరాజన్ దృష్టి..

### పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు

- తెలంగాణ కాంగ్రెస్ నేతలతో మీనాక్షి భేటీ
- హైదర్‌గూడ క్యాంపు ఆఫీసులో వరుస సమావేశాలు
- తొలుత ఆదిలాబాద్ లోక్‌సభ నేతలతో చర్చలు

హైదరాబాద్,మే28,(నిజం చెపుతాం) తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ప్రస్తుతం హైదరాబాద్‌లో పార్టీ నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ బలోపేతం, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పనితీరుపై ఆమె సమీక్షలు జరుపుతున్నారు.హైదర్‌గూడలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం ఈ సమీక్షలకు వేదికైంది. పార్లమెంట్ నియోజకవర్గాల ప్రాతిపదికన జరుగుతున్న ఈ భేటీలలో మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులతో ఆమె చర్చలు జరుపుతున్నారు. పార్టీ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యలపై స్పందన వంటి అంశాలపై ప్రధానంగా చర్చిస్తున్నట్లు సమాచారం.

## రాజ్యసభకు కమల్ హాసన్



- 2024 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు రాజ్యసభ సీటు
-కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ప్రకటన
- రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు

ప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారైంది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు రాజ్యసభ సీటు కేటాయించారు. ఇందులో భాగంగా కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు జరగనున్నాయి.




## ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి

- ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నివాళి
- తెలుగు సంస్కృతి, సినిమా, సామాజిక సేవల్లో ఎన్టీఆర్ ది చెరగని ముద్ర అని కితాబు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 102వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘన నివాళి అర్పించారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడిగా ఎన్టీఆర్‌ను అభివర్ణించిన పవన్ కల్యాణ్, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు."తెలుగు జాతి గర్వించదగ్గ మహానీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి 102వ జయంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నీరాజనం. ఎన్టీఆర్ గారు తెలుగు సంస్కృతి, సినిమా, సమాజ సేవల్లో తనదైన ముద్ర వేశారు. మాయాబజార్, మిస్సమ్మ, సంపూర్ణ రామాయణం వంటి అనేక చిత్రాలలో అజరామర నటనతో చిరస్థాయిగా నిలిచిపోయారు.

## ఏపీలో పూర్తిగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు

- మే 26 రాయలసీమలో ప్రవేశం
- మే 28 నాటికి రాష్ట్రమంతటా విస్తరణ
- అధికారికంగా ప్రకటించిన ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ
-రాష్ట్ర ప్రజలకు ఉపశమనం, వర్షాకాలం ఆరంభం



ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఎంతో ఉపశమనం కలిగిస్తూ నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతటా విస్తరించాయి. ఎండల తీవ్రతతో అల్లాడుతున్న జనాలకు చల్లని కబురు అందిస్తూ, వ్యవసాయ రంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తూ ఈ పవనాలు రాష్ట్రమంతటా ఆవరించాయి. మే 26న రాయలసీమలోకి ప్రవేశించిన నైరుతి, ఈరోజు (మే 28) నాటికి ఆంధ్రప్రదేశ్ మొత్తం విస్తరించినట్టు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా వెల్లడించింది.

# తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్

**- ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి-**
**-నందమూరి యువసేన నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్**



చౌటుప్పల్,మే28 నిజం చెపుతాం) చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో దేప శ్యాంసుందర్ నివాసంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలుగు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన మహెూన్నత వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు అని అన్నారు.తెలుగు ప్రజల గుర్తింపు విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ప్రజా సంక్షేమం,రాజకీయ,సినిమా,సాంస్కృతిక రంగాల్లో వారు చేసిన కృషి,కోట్లాది హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు శ్రీనివాస్ గౌడ్,సిలువేరు భిక్షపతి,రాచర్ల భద్రయ్య,అప్పిసు లింగస్వామి,చందుపట్ల సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక దామోదర వీర సావర్కర్ 142వ జయంతి కార్యక్రమం



చౌటుప్పల్,మే28 (నిజం చెపుతాం): భారత్ వికాస్ పరిషత్ కొమరం భీమ్ శాఖ చౌటుప్పల్ ఆధ్వర్యంలో వినాయక దామోదర్ వీర సావర్కర్ 142 వ జయంతిని పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కొమరం భీమ్ బ్రాంచ్ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు మాట్లాడుతూ..భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు హిందూ మహాసభ అధ్యక్షుడు,అనైక్యత, అంటరానితనం,సాంఘిక దురాచారాలతో కష్టాలు పడుతున్న హిందూ సమాజంలోని అసమానతలు రూపుమాపి జాతిని సమైక్యం చేసేందుకు నడుం బిగించిన హిందూ సమాజ సంఘ సంస్కర్త,సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఐక్యత తీసుకురావడానికి సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసి సామాజిక సమరసతకు బాటలు వేసిన ఆద్యుడు,"మతం మారడం జాతీయత మారడంతో సమానం"అని ప్రకటించిన జాతీయవాది.రెండు యావజ్జీవ కారాగార శిక్షలు అనుభవించిన స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు.దేశం కోసం కుటుంబాన్ని ఆస్తిని అన్నింటినీ తృణప్రాయంగా అర్పించిన త్యాగశీలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు చికూరి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు శివకుమార్,పీడీలు లింగయ్య,శోభ,అనిల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్ ను గవర్నమెంట్ గుర్తించాలి - టిపిటిఎల్ఎఫ్



నకిరేకల్ మే 28( నిజం చెపుతాం ) బుధవారం నకిరేకల్ స్టేడియంలో ప్రైవేట్ టీచర్స్ మీటింగ్ జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్స్ ను అడ్మిషన్లకోసం వేసవిలో అధిక వత్తిడి చేయొద్దని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ( టి పి టి ఎల్ ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు ఏ. విజయ్ కుమార్ విద్యాసంస్థలను డిమాండ్ చేశారు. ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ను వేసవిలో అడ్మిషన్ ల పేరుతో యాజమాన్యాలు అధిక వత్తిడి చేయొద్దని డిమాండ్ చేశారు. ఆదివారం సెలవు రోజు కూడా అడ్మిషన్ క్యాంపెయిన్ చేయాలనడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. అలాగే ప్రభుత్వాలు కూడా ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ విద్యారంగానికి చేస్తున్న సేవలు గుర్తించడం లేదని, ప్రైవేట్ టీచింగ్ ఫ్యాకల్టీ లేకుండా ఈరోజు తెలంగాణలో విద్యారంగం నడవని పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. అటువంటప్పుడు ప్రైవేట్ టీచర్ విద్యకు తోడ్పాటు నందిస్తున్న విషయాన్ని అధికారులు గ్రహించాలని ఆయన సూచించారు. విద్యారంగ అభివృద్ధికి ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఎంతో సహకారం అందిస్తున్నారని వారికి సెలవులు, టైమింగ్స్, ఈ ఎస్ఐ, పి ఎఫ్ తప్పక అమలు చేసేలా ప్రభుత్వం ప్రైవేట్ యాజమాన్యాల మీద వత్తిడి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మీటింగ్ లో టి పి టి ఎల్ ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రభాత్, టీచర్స్ కాశయ్య, నాగేందర్, ఉపేందర్, నరసింహారావు, రోజా, యూత్ నాయకులు శివశంకర్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,పద్మశ్రీ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు





చౌటుప్పల్,మే28 (నిజం చెపుతాం):తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ,పద్మశ్రీ, స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు చౌటుప్పల్ మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య ముఖ్య అతిథిగా హాజరై,మాట్లాడుతూ. తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా చెప్పుకునే వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు.అలాగే ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నా తెలుగుదేశం పార్టీ వచ్చాకే దేశంలోకానీ,ప్రపంచంలో కానీ తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందని తెలిపారు.ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు,ఒకశక్తి అని కొనియాడారు.అలాగే భువనగిరి అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు గుమ్మడి అంజిరెడ్డి మాట్లాడుతూ..ఆనాడు తెలుగు వారికి జరుగుతున్న నియంత్రత్వాన్ని చూసి,ఈ వివక్ష కేవలం మనుషులకే కాదు,యావత్ తెలుగుజాతి ఆత్మగౌరవానికి అవమానం అని చెప్పి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవంతో నియంతృత్వాన్ని తరిమికొట్టామని తెలిపారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు ఆత్మవిశ్వాసంతో తెలుగు ప్రజల భవిష్యత్తుకు పునాదులు వేశారని అన్నారు.అనంతరం కేకు కటింగ్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వరకాల వెంకటేశం గౌడ్,నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్,సిలివేరు రాజు,ముత్యాల పాపిరెడ్డి, తడక కోటేశ్వర్,గోగినేని కృష్ణ తేజ,నూనె వెంకటేశం, బోదుల గణేష్,సింగిరెడ్డి సురేందర్ రెడ్డి,గోసుకొండ వెంకటేశం,చెరుకు అశోక్, తోర్పునూరి శ్రీను,కంచర్ల యాదయ్య,నూనె వెంకటేష్ యాదవ్,పాశం రఘుపతి,ఉపేంద్రచారి, జాజుల శ్రీనివాస్,మారగోని అంజయ్య,మంకీ మహేష్,ఎం.శ్రీనివాస్, మనోజ్,సాయి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్ట రక్షణకై,కూలీల సమస్యల సాధనకై మే30న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు**

చౌటుప్పల్,మే28(నిజం చెపుతాం):ఉపాధి హామీ చట్టరక్షణకై కూలీల సమస్యల సాధనకై డిమాండ్ చేస్తూ ఈ నెల 30న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య డిమాండ్ చేశారు.బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల మండల పరిధిలోని తూప్రాంపేట,మల్కాపురం గ్రామాల్లో ఉపాధి హామీ పనుల ప్రదేశంలో జరిగిన కూలీల సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పేదలు,వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య పోరాటం తోపాటు వామపక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి 100రోజుల పని గ్యారంటీ కోసం తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా నిధులను క్రమక్రమంగా తగ్గిస్తూ ఎత్తివేయాలని కుట్ర చేస్తుందన్నారు.గత సంవత్సరం 2.50 లక్షల కోట్ల రూపాయలు ఉపాధి హామీ పనులకు కేటాయించాల్సి ఉండగా 90 వేల కోట్లు ఖర్చు చేసిన పాలకులు ఈ సంవత్సరం 86 వేల కోట్ల రూపాయలకు తగ్గించిందన్నారు.దీంతో కూలీల జాబ్ కార్డులు,పని దినాలు పెద్ద ఎత్తున తగ్గించడం జరుగుతుందన్నారు. పథకం ప్రారంభంలో 2005 సంవత్సరంలో కూలీలందరికీ పనిముట్లు గడ్డపార,పార,తట్ట, గొడ్డలి లాంటివి ఇస్తామని చెప్పి కేవలం కొద్ది మంది కూలీలకు ఇచ్చి గత10 సంవత్సరాలుగా కూలీలకు పనిముట్లు ఇవ్వడం లేదన్నారు.పనిచేసే చోట టెంటు మరియు మంచినీళ్లు ఏర్పాటు చేయడం లేదని,వారం వారం రావలసిన కూలీ డబ్బులు 5,6 వారాలుగా పెండింగ్ లోనే ఉంటున్నాయని దీంతో కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన 307 రూపాయలు ఎవరికి అందని పరిస్థితిలో ఏర్పడ్డాయని కేవలం 150 నుండి 200 కు మించడం లేదని కొలతలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.పే స్లిప్పులు ఇవ్వకపోవడంతో కూలీలు తమకు ఎంత కూలి చెల్లిస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం వెంటనే ఈ సమస్యల పరిష్కారం కోసం దిగి వచ్చే విధంగా ఈనెల 30 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి మీసాల శీను, మండల కమిటీ సభ్యులు గుండ్ల మహేష్,మంచిని పద్మ,సోమ పద్మ,బద్రి నీలమ్మ,తనగల దేవి,పెరుమళ్ళ పావని,శ్రీపతి భారతమ్మ,ఈదుల కలమ్మ,బండారి వసంత,సంగం వినోద తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట ఆలయ ప్రసాదాల గోదాం నుంచి చింతపండు బస్తాల చోరీ

**-దేవస్థానంలో జరిగిన చోరీపై పూర్తిస్థాయి విచారణ జరపాలి**
**-బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్**

యాదగిరిగుట్ట,మే28(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ప్రసాదాల గోదాం నుండి సురక్ష ఉద్యోగులు చింతపండు బస్తాలు చోరీ చేసి కారులో తరలించడానికి సిద్ధం చేస్తున్న సమయంలో పోలీసులకు పట్టుబడ్డారు.కారులో ఉన్న ఒక్కొక్కటి 30 కిలోల 6 బస్తాల చింతపండు పట్టుకున్నారు. చింతపండు చోరీ చేస్తూ పట్టుబడ్డ సురక్ష ఉద్యోగులపై వారి వెనకాల ఉన్న ప్రతి ఒక్కరిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ దేవస్థానం డీఈవో కి బీజేపీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ పూర్తి స్థాయి ఈవో లేకపోవడం వల్ల అధికారులు ఇష్టం వచ్చినట్టు దోపిడీ కి తెరతీస్తున్నారని వీరి వెనక ఉన్నతాధికారుల హస్తం ఉందని, అర్ధరాత్రి ప్రసాద తయారీ గోదాం తలుపులు, తాళాలు ఎలా తీసి ఉన్నాయి. దొంగతనానికి ఉపయోగించినటువంటి కారు రాత్రి కొండ పైకి పైకి ఎలా వచ్చింది ఎవరి రెఫరెన్స్ మీద కొండపైకి కారు అనుమతించారని ఈ యొక్క దొంగతనానికి సహకరించినటువంటి అధికారుల పైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. చింతపండుకే రక్షణ లేనప్పుడు మరియు స్వామివారి యొక్క బంగారానికి రక్షణ ఉందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుందన్నారు,ఎన్ని రోజుల నుండి ఈ దొంగతనం జరుగుతుంది అని ప్రశ్నించారు.దొంగతనం చేసినటువంటి వ్యక్తులకు ఫోన్ కాల్ లిస్ట్ బయట పెట్టాలని గోదాంలో సీసీ కెమెరాలు లేకపోవడం ఉన్న కెమెరాలు బంద్ చేయడం అనేది వీళ్ల యొక్క అవినీతికి సాక్ష్యం మని తెలంగాణ తిరుపతిగా వేరుగాంచిన పెద్ద దేవస్థానంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు లేవని 500 కెమెరాలు దేవస్థానానికి మంజూరి అయిన వాటిని వినియోగించకపోవడం, సీసీ కెమెరాల ఏర్పాటుకు అడ్డుపడుతున్న ఆలయ అధికారి ఎవరో చెప్పాలని, దోపిడీలు చేస్తున్నారని చింతపండు చోరీ పారదర్శకంగా చేపట్టాలని లేనిచో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, మందోజు నరేష్, బుచ్చిబాబు, వాసుదేవ రెడ్డి, శివ,సురేష్, ప్రవీణ్, శ్యామ్తదితరులు పాల్గొన్నారు.





# జూన్ 6వ తేదీన ఆలేరు నియోజకవర్గానికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

తుర్కపల్లి, మే 28(నిజం చెపుతాం) తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంబంధించిన స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో సంబంధిత అధికారుల తో సభ స్థలంలో హెలి ప్యాడ్, సభ స్థలం, పార్కింగ్, స్థలాలను కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 6 వ తేదీన తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్ట్ 700 కోట్ల తో, మెడికల్ కాలేజ్ 183 కొట్లతో, ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200 కోట్లతో,వేద పాఠశాల 23 కోట్ల తో , కొలనుపాక, కాల్వపల్లి, కాల్వర్టులు 15 కోట్లతో, మోటకొండూరు మండల ప్రభుత్వ కార్యాలయలు 10 కోట్లతో , గోదాములు,కు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.జూన్ 6వ తేదీన నిర్వహించే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,కోమటి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,హాజరువుతున్నారని ఈ మేరకు ఆలేరు నియోజకవర్గం నుండి సుమారు 50 వేల మందితో పెద్ద ఎత్తున్న తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామంలో సభ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గురుస్వామిలు మజ్జిగ పంపణి కార్యక్రమం



నేరేడుచర్ల మే 28,(నిజం చెపుతాం న్యూస్):అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో మన నేరేడుచర్ల సెంటర్లో అయ్యప్ప స్వామి గురు స్వాముల ఆధ్వర్యంలో ఈరోజు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిన ది ఈ సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యులు చిన్నపల్లి శ్రీను గురుస్వామిహోహోమాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల అయ్యప్ప గురు స్వాములు భక్తులు అందరూ కూడా 100 మాటలు మాట్లాడే దానికంటే ఒక ఆచరణహోముఖ్యమని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాప అధ్యక్షులు రాజేష్ పాండే గురుస్వామి గారి ఆదేశాల మేరకుఈరోజు ఏకకాలంలో బుధవారం 12 గంటలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగినది ప్రతి నెల స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా సూర్యాపేట జిల్లాలో ఉన్నటువంటి గురు స్వాములు అందరూ కూడా ఏదో ఒక కార్యక్రమం మజ్జిగ అన్నదానం పడిపూజ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఈ విధంగా మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మన టౌన్ ఎస్ఐ రవీందర్, కొణతం కృష్ణారెడ్డి ,చిట్యాల శ్రీను, ఏడవల్లి సత్యనారాయణ రెడ్డి టీచర్, కూరగాయల కృష్ణహోజొన్నలగడ్డ సైదులు గురుస్వామి,గానుగు బండ వెంకటేశ్వర్లు గురుస్వామి, గతుర్క వెంకటేశ్వర్లు,యారవ సురేష్ ,అయ్యప్ప కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మదన వేణుగోపాల స్వామికి పంచామృత అభిషేకాలు...

**- కన్నుల పండుగగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం.**

**- సాయంత్రం స్వర్ణగిరి శ్రీనివాసునికి తిరువీధి ఉత్సవ సేవ.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: మే 28(నిజం చెపుతాం)అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. అమావాస్య ని పురస్కరించుకొని శ్రీ సుదర్శన నరసింహ ఇష్టి హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో కృత్తికా నక్షత్రం పురస్కరించుకొని శ్రీ మదన వేణుగోపాల స్వామి వారికి పంచామృత అభిషేకాన్ని ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ...దివ్యానుభూతిని పొందారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ... తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక



ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు

**- నందమూరి తారక రామారావు102వ జయంతివేడుకలు.**

**- పట్టణ ఎన్టీఆర్. టీడీపీ పార్టీ అభిమానులు ఆధ్వర్యంలో**



నేరేడుచర్ల మే 28(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుక కార్యక్రమంహో హో పట్టణంలో బుధవారంహోర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన అభిమానులు జై తెలుగుదేశం జై ఎన్టీఆర్ . అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ఎన్టీఆర్ అభిమానులు చావా వీరభద్రరావు,కొణతం ఆదిరెడ్డి, నాగండ్ల శ్రీధర్, పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, కొదమ గుండ్ల నగేష్ ,కట్టా వెంకటరెడ్డి, నిమ్మ గ డహోబ్బారావు, నాగండ్ల వెంకటేశ్వరరావు , మోహన్ రావు,కిషోర్,యారవ సురేష్, కుంకు చిన్నయ్య, మా శెట్టి సైదయ్య ,చెరుకుపల్లి రవి, కుంకు రాజేష్ కుమార్, రోశయ్య, అల్లు నాగభూషణం, హోటల్ బాలకృష్ణ, నరేందర్ ,జగతయ్య, కోవి సుబ్బారావు,హోనుపాల పిచ్చిరెడ్డి, హోటల్ అంకయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, టిడిపి పార్టీ ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు..

**- బిందునీటి సేద్యం ద్వార నీటి ఆదాతో పాటు అధిక దిగుబడి సాధ్యం**

**- సమర్థంగా నీటిని వినియోగించాలి**

**- సహాయ వ్యవసాయ సంచాలకురాలు, శాంతి నిర్మల**





మోటకొండూరు: మే 28(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రములో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అను కార్యక్రమం ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన యాదగిరిగుట్ట డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకురాలు శాంతి నిర్మల మాట్లాడుతూ...రైతులు సాగునీటిని ఆదా చేసి, భావితరాలకు అందించాలన్నారు. గడచిన యాసంగిలో, నీటి కొరత వల్ల పలు గ్రామాల్లో వరి పంట దెబ్బతిన్న దృష్ట్యా, వరి విస్తీర్ణాన్ని తగ్గించి ఆరుతడి పంటల సాగు పెంచాలన్నారు. తగ్గిన భూగర్భ జలాల దృష్ట్యా కూడ ఆరుతడి పంటల సాగు అనివార్యమన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన మరియు విస్తరణ సంఘం సభ్యులైన మంతపురి యాదగిరి మాట్లాడుతూ...బిందునీటి సేద్యం ద్వార నీటి ఆదాతో పాటు అధిక దిగుబడి సాధ్యమన్నారు. బిందునీటి సేద్యానికి ఉద్యాన శాఖ సబ్సిడీలను అందజేస్తుందన్నారు. బిందునీటి సేద్యంలో చీడపీడలు తక్కువగా ఆశిస్తాయని,తద్వార సస్యరక్షణ ఖర్చులు తగ్గి రాబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా 5 అంశాలని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ వివరించారు. 1.అవసరం మేరకే రసాయనాలను వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం. 2.విక్రయ కేంద్రాల్లోని రసీదులను భద్రపరచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందడం. 3.అవసరమైనంతనే యూరియా వాడి, సాగు ఖర్చును తగ్గించాలన్నారు. 4.పంట మార్పిడి పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందడం. 5.చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడటం పశువైద్యాధికారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ...వర్షాకాలంలో పశువుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ బి.అనిల్ కుమార్,బి.రాజా మధుశేఖర్,మండల వ్యవసాయాధికారి రమాదేవి వ్యవసాయ విస్తరణ అధికారులు సురేష్,వెంకటేశ్,శివాని, మాజి సర్పంచ్ ఐలయ్య, అభ్యుదయ రైతులు కంచి మల్లయ్య,సిద్దా రెడ్డి,యెల్లారెడ్డి, రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినులు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ప్రభుత్వ అధికారులు

**- విత్తనాలు షాపులో ఇన్స్పెక్షన్ చేయడం జరిగిందిహో**

**- జయలక్ష్మి ఫర్టిలైజర్ విత్తనాల షాపు ను తనిఖీహోసిన మండలప్రభుత్వ అధికారులు.**

**- షాపులో ఎటువంటి విత్తనాలు స్టాక్ లేదని రిజిస్టర్ లో ఎంటర్ చేశారు.**

**- ఎవరైనా నకిలీ విత్తనాల అమ్మితేహోన చర్యలు తీసుకుంటాం.**

**- రైతులకు న్యాయమైన విత్తనాలు అందజేసి ప్రతి రైతుకు బిల్లులు ఇవ్వాలని తెలిపారు.**

నేరేడుచర్ల మే, 28(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్హోఆధ్వర్యంలో బుధవారంహోయలక్ష్మిహోర్టిలైజర్ షాప్ ని తహసీల్దార్ సైదులు గౌడ్, మండల వ్యవసాయ అధికారి జావీద్, ఎస్ఐ రవీందర్ నాయక్,హోన్స్పెక్షన్ చేయడం జరిగినది . షాపులో ఎటువంటి విత్తన నిల్వలు కూడా లేవు ,హోత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్స్ ని వెరిఫై చేయడం జరిగినది. ఈ సందర్భంగా తహసీల్దార్ సైదులు గౌడ్, ఎస్. ఐ. రవీందర్ మాట్లాడుతూ మండలంలో రైతులందరూ కూడా లైసెన్స్ గల షాపులోనే విత్తనాలు ఖరీదు చేయాలని తెలిపారు డీలర్లు అందరూ నాణ్యమైన వరి విత్తనాలు అమ్మాలనిహోతి రైతుకు బిల్లు లు కంపల్సరిగా ఇవ్వాలని డీలర్లు విత్తనాల కొరత సృష్టించకుండా అధికారులు చూడాలనిహోకిలీ విత్తనాలు



ఎవరైనా అమ్మితే సమాచారం ఇవ్వాలని చెప్పారు.హోకిలీ విత్తనాలు అమ్మినట్లు గుర్తించినట్లయితే వారి మీద చట్టపరంగా చర్యలు తీసుకొని పీడీ కేసులు కూడా పెడతామని హెచ్చరించడం జరిగినది

# 42% రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహించకుంటే ఆమరణ నిరాహారదీక్ష



**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా..**

మునగాల, మే 28 ( నిజం చెపుతాం )కోదాడ నియాయోజకవర్గం మునగాల మండలం మునగాల బీసీలకు 42% రిజర్వేషన్లపై జీవో జారీచేసి.. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. ఈ అంశాన్ని కేంద్రపై నెట్టేసి తప్పించుకుంటే 1000 మంది బీసీ నేతలతో కలిసి ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుంటాం' అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా హెచ్చరించారు. బుధవారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులు, బీసీ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రిజర్వేషన్ల అమలు ప్రక్రియ పై ముందు కెళ్లాలని కోరారు. పార్టీల పరంగా 42% రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటిస్తున్నారని, అలాకాకుండా చట్టపరంగా బీసీల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.'చలో ఢిల్లీ' నిర్వహించి ఈ అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు మొగిలిచర్ల సత్యనారాయణ, రావులపెంట రాజబాబు, మేకపోతుల వెంకటేశ్వర్లు, పింగిలి వెంకన్న, గండు నారాయణ, రావులపెంట పరుశు రాములు, తుమ్మల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# "డీజే" సౌండ్స్ పెట్టి పొల్యూషన్ కిపాల్పడిన వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసిన..

**- ఎస్సై రవీందర్ నాయక్ .**

నేరేడుచర్ల మే 28(నిజం చెపుతాం న్యూస్):తేది 27.05.2025 రోజున రాత్రి అందాజా 10-00 గంటల సమయములోహోటువంటి పర్మిషన్ లేకుండా నేరేడుచెర్ల పట్టణం రామాపురం రోడ్ నందుహోటువంటి పర్మిషన్ లేకుండా అధిక సౌండ్ తో డీజే,హోపెట్టి సౌండ్ పోల్యూషన్ కి పాల్పడిన ఏపీ.20.%ఎ%.8173 నెంబర్ గల,డీజే, వాహనం డ్రైవరుహోనర్ పై కేసు నమోదు చేసి అట్టి,డీజే, వాహనాన్ని సీజ్ చేయనైనది. ఎస్. ఐ.వీందర్ నాయక్ సమావేశం లో తెలిపారు.

# కంఠమహేశ్వర స్వామి దేవాలయంకు సీసీ కెమెరా బహుకరణ



గరిడేపల్లి మే 28 (నిజం చెపుతాం) బుధవారం రోజు కీతవారిగూడెం గ్రామంలో శ్రీ సూరమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి దేవాలయం ముందు భాగంలో సీసీ కెమెరా నిర్మించడం జరిగింది. ఈ సీసీ నిర్మాణానికి తన సొంత ఖర్చులతో దాతలుగా పోలంపల్లి (అరుణ జ్ఞాపకార్థం) ఆనంద్ బాబుగౌడ్ ధర్మపత్ని విజయ వారి కుమారులు వేణు అరుణ్ కుమార్ కూతురు హేమ లు సహకరించారు. ఈ కార్యక్రమంలోదేవాలయ చైర్మన్ నర్సింగ్ సైదులు, వైస్ చైర్మన్ పెండె%శీ% వీరస్వామి, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ వెంకన్న, గుండు వెంకన్న, కమిటీ సభ్యులు, గౌడ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. వీరు గతంలో కూడా కంఠమహేశ్వర స్వామి దేవాలయం లో 50,116 రూపాయల తో ఆఫీస్ గదిని నిర్మించడం జరిగింది. వీరికి గౌడ కమ్యూనిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు

గరిడేపల్లి మే 28 (నిజం చెపుతాం) "వికసిత్ కృషి సంకల్ప అబియాన్" కార్యక్రమంలో భాగంగా ప్రయోగశాల నుంచి భూమికి అనే నినాదంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా ఈ నెల 29 నుంచి జూన్ 12వ తేదీ వరకు రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జ్, డి.నరేష్ తెలిపారు. రోజు 3 గ్రామాలు చొప్పున 23 మండలాల్లోని గ్రామాలను హైదరాబాదు నుండి ఐ.సి.ఏ.ఆర్ శాస్త్రవేత్తలు, కేవికే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు మూడు బృందాలు గా ఏర్పడి గ్రామాలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. అదే విధంగా రాబోయే వానకాలంకి అనువైన పంటలు, అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, ఎరువుల యాజమాన్య పద్ధతలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు, డ్రోన్ వినియోగం, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.



# మర్రిగూడెం గ్రామ అధ్యక్షుడి నియామకం

హుజూర్ నగర్ మే 28 నిజం చెపుతాం న్యూస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ మండలం మర్రిగూడెం గ్రామ అధ్యక్షుడిగా కడియాల అశోకు ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు బుధవారం పట్టణంలోని బీసీ భవన్లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఐక్యతతో ముందు కొనసాగాలని, 52 శాతం ఉన్న బీసీలకు రాష్ట్రంలో దేశంలో దక్కవలసిన వాటా అందటం లేదని న్యాయంగా రావాల్సిన వాట కోసం బీసీలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బిసి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీలోని 28 వార్డులలో వార్డ్ కమిటీలు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు గారు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, ,



పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వర్లు హుజూర్నగర్, వార్డు ఇన్చార్జులు యుగంధరాచారి, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మాచారి, కోలపాటి వెంకటేశ్వర్లు, కర్నే కృష్ణ, అన్నదానం గోపి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్‌లో హై టెక్ స్టడీ సెంటర్ ప్రారంభం





హుజూర్ నగర్ మే 28 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ పట్టణంలో భద్రకాళి షాపింగ్ మాల్ కాంప్లెక్స్ పైన నిరుద్యోగుల ఉద్యోగాల ప్రిపరేషన్ కోసం ఏర్పాటుచేసిన ఏసి, నాన్ ఎసి హైటెక్ స్టడీ సెంటర్ ను బుధవారం సీఐ చరమందరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు లు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనిరుద్యోగ యువతీ యువకులకు జాబ్స్ ప్రిపరేషన్ కావడం కోసం ప్రత్యేక వసతులతో హైటెక్ యాజమాన్యం ఏసీ, నాన్ ఏసి, ఇంటర్నెట్ సౌకర్యం, ఉన్న స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఎంతో దూరదృష్టితో ఆలోచించి ప్రభుత్వం ఇచ్చే ఉద్యోగ నోటిఫికేషన్లు కోసం నిరుద్యోగులు కాంపిటేషన్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ కావడానికి దూర ప్రాంతాలకు వెళ్ళకుండా సరైన వసతులతో తక్కువ ఖర్చుతో లేకుండా అన్ని సౌకర్యాలతో స్టడీ సెంటర్లను వినియోగించుకోవాలని కోరారు. పోలీస్ శాఖకు సంబంధించిన నోటిఫికేషన్ వస్తే మేము దగ్గర ఉండి యువతీ యువకులకు ప్రత్యేక ట్రైనర్స్ తో కోచింగ్ ఇప్పిస్తామని, నిరుద్యోగ యువత ఇలాంటి స్టడీ సెంటర్లను సద్వినియోగం వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ్య జక్కుల మల్లయ్య, మల్లమ్మ, స్టడీ సెంటర్ యాజమాన్యం లింగస్వామి, నాగరాజు, నరసింహారావు స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# తలకొండపల్లి మండలానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఎంపీ మల్లు రవికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**- తెలియజేసిన పెరుమాండ్ల సురేష్ బిఈడి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 28 ( నిజం చెపుతాం )తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ బీఈడీ హర్షం వ్యక్తం చేశారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి యంపి మల్లు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారువిద్యావంతుడు భవిష్యత్ తరాల బాటసారి తన ప్రాంత బిడ్డల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసే ప్రజానాయకుడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 200వందల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను తనసొంత మండలమైన తలకొండపల్లి ప్రాంతానికి తేవడం ఎంతో గర్వించదగ్గ విషయం అంటూ తలకొండపల్లి మండల అభివృద్ధికి ఇదొక మైల్సు రాయిగా చెప్పుకోవచ్చంటూ తలకొండపల్లి యువ నాయకుడు మండల సురేష్ సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల్ల పులి బిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అణగారిన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పిల్లల భవిష్యత్తుకై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్



పాఠశాలలను నెలకొల్పి ఒక కుటుంబ వాతావరణలో ఎలాంటి కులమత బేధాలు లేకుండా అందరికీ ఒకేదగ్గర విద్యను అందించడం సమా సమాజ నిర్మాణా మానవతస్ఫూర్తికి ఇదొక్క నిదర్శనం, ఈ బృహత్ కరమైన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా విచ్చేసి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో శంకుస్థాపన చేసిన శుభసందర్భంగా భక్తులందరికీ ఈ ప్రాంత ప్రజల రక్షణ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసిన యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ బీఈడీ

# సిద్దేశ్వర లింగస్థాపన - శ్రీ గణేష్ నాగదేవత పోచమ్మ నంది పునప్రతిస్థాపన

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 28(నిజం చెపుతాం)సిద్దేశ్వర లింగ స్థాపన -శ్రీ గణేష్ నాగ దేవత పోచమ్మ నంది పునప్రతిస్థాపన వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామం లో బుధవారం విగ్రహ పున ప్రతిష్టాపన కార్యక్రమం వేడుకల్లో పాల్గొన్న డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. పాల్గొని ముందుగా దేవతల ఆశీర్వాదం తీసుకొని ఆశీస్సులు పొందారు. అలాగే గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు గ్రామ సభ్యులకు శుభాకాంక్షలు





తెలిపారు.వారితో శివాజి పాటిల్,జైవంత్ మాజీ సర్పంచ్,వెంకట్ రెడ్డి,ప్రకాష్ పటేల్,దానజీ పాటిల్,దివాకర్ రెడ్డి,విఠల్ రెడ్డి,బాబు,హన్మంత్ ,జైరాజ్ మాజీ సర్పంచ్,సంజీవ్. జగదీష్,బీ రాజు,విఠల్ రెడ్డి,అ%శీ%బదాస్ తదితరులు పాల్గొన్నారు.

# కచవాని సింగారం లో హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన,శిబిరానికి హాజరైన తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 28 ( నిజం చెపుతాం)కచవాని సింగారం గ్రామ పంచాయతీలో రక్తదాన శిబిరం అవయవదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరం రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో, హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆధ్వర్యంలో, యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించడంకోసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా పీర్జాదిగూడ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరై, తమ ప్రేరణతో కార్యక్రమానికి మరింత గొప్పతనాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగాతుంగతుర్తి రవి మాట్లాడుతూ "సమాజానికి మనం ఇచ్చే ఉత్తమమైన కానుక రక్తదానం అవయవదానం. ఇవి కొత్త జీవితాన్ని ప్రసాదించగల శక్తివంతమైన చర్యలు. మన సన్నిహితులు , తెలియని వారు గానీ ఓ ప్రమాదంలో ప్రాణాలతో పోరాడుతున్నప్పుడు మనము ఇచ్చిన రక్తం లేదా అవయవం వారి జీవితాన్ని నిలుపుతుంది. ఇది కేవలం దానంకాదు ఇది ఓ జీవితం పునరుత్థానం.యువతలో సేవా స్ఫూర్తిని



నింపడమే ఈ కార్యక్రమాల ఉద్దేశ్యం. మీరు అందరూ స్వచ్ఛందంగా ముందుకు రావడం చూస్తే గర్వంగా ఉంది. మన గ్రామం ఇలా మానవతా విలువలకు మారుపేరు కావాలి. రెడ్ క్రాస్ సంస్థతో కలిసి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించే బాధ్యత మనందరిదీ. ఒకరికి చేసిన సహాయం వందల మందికి మార్గదర్శకంగా మారుతుంది."ఈ సందర్భంగా ఆయన రెడ్ క్రాస్ బృందానికి, హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆర్గనైజేషన్ కు, గ్రామపంచాయతీకి, గ్రామ యువతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.రక్తదానం అనేది ప్రాణదానమే అన్న నినాదంతో యువతీయువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తాన్ని దానం చేయడం గర్వకారణంగా నిలిచింది. అలాగే అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంచే విధంగా అధికారులు, వైద్య సిబ్బంది ప్రసంగించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం గ్రామస్థులు యువత నుండి విశేష స్పందన పొందింది. రెడ్ క్రాస్ బృందం, హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆర్గనైజేషన్ సభ్యులు, గ్రామపంచాయతీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# చిలక నగర్‌లో ఘనంగా వీర సావర్కర్ జయంతి





**- సావర్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించిన బిజెపి నాయకులు గోనె శ్రీకాంత్,**

**- చిలకనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు డప్పు దత్త సాయి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 28 ( నిజం చెబుతాం ) బుధవారం వీర సావర్కర్ జయంతి పురస్కరించుకుని చిల్కానగర్ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది, బిజెపి డివిజన్ అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ..స్వాతంత్ర్య ఉద్యమ విప్లవకారులలో అగ్రగణ్యుడు, కవి, వక్త చరిత్ర కారుడు, సంఘసంస్కర్త, రచయితగా తన రచనల ద్వారా దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపిన మహనీయుడు, మాతృ భూమి కోసం మరణం కూడా జననం లాంటిదే అని నినదించి తన జీవితాన్ని క్షణం క్షణం కణం కణం భరతమాత కీ సమర్పించిన వినాయక్ దామోదర్ వీర్ సావర్కర్ జయంతి సందర్భంగా ఆ గొప్ప దేశభక్తుడిని స్మరించుకుంటూ ఆమహనీయుడు దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలను ప్రతి భారతీయుడు తెలుసుకోవాలని సావర్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వ్కెద్యుల వీరారెడ్డి, మహిళా నాయకురాలు దొంతి ప్రభావతి, మాధవేని మమత, పారుపాటి రాంరెడ్డి, పోలోజు శ్రీనివాస్ చారి, నాంపల్లి అశోక్ ప్రజాపతి, సబ్బని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్‌లో ఘనంగా మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతి వేడుకలు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 28 ( నిజం చెపుతాం):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు బుధవారం నారాయణఖేడ్ పట్టణం రోడ్ మార్గంలో గల ఎస్వీఎస్స్ ఏజెన్సీలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా అర్థం విశ్వనాథ్ తదితరులు మాట్లాడుతూ నూతనంగా మండలాల వ్యవస్థ ఏర్పాటు చేసిన ఘనత ఆయనదే అన్నారు పేద ప్రజల కోసం 2రూపాలకు కిలో బియ్యం పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఆయనదే అన్నారు సర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డు ప్రకటించాలని ఆయన అభిమానులు కోరారు ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, మాజీ



ఎంపీపీ దుర్గయ్య, డాక్టర్ బాలాగౌడ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రమాబాయి అంబేద్కర్ వర్ధంతి...







**- స్త్రీ వాద రచయిత చలం జయంతి,**

**- నాచారంలో మహిళ జేఏసీ ఆవిర్భావ సభ,**

**- జేఏసీ సంస్థల వ్యవస్థాపకులు నల్ల రాధాకృష్ణ,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 28 (నిజం చెబుతాం) ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లో రమాబాయి అంబేద్కర్ వర్ధంతి, స్త్రీ వాద రచయిత చలం జయంతి సందర్భంగా "మహిళా జేఏసీ "ఆవిర్భావ సభ నిర్వహించడం జరిగింది. జేఏసీ సంస్థల వ్యవస్థాపకులు నల్లా రాధా కృష్ణ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మహిళా మోర్చా స్టేట్ ప్రెసిడెంట్ డా శిల్పా రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మహిళా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మలా రెడ్డి, గద్ద సరోజినీ, పద్మిని సారా, మనోహర, ధర్మావతి, కరాటే శ్రీరామ్, తిప్పిరి రాజబాబు, దొంతుల శ్రీను, సిద్ధికి సోనూ, కనకమేడల రాంబాబు, బొడ్డు శివ, ఎమ్మార్పీఎస్ అంజి మాదిగ, కొమ్మగాళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని కాలనీలా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 28 (నిజం చెబుతాం)నియోజకవర్గ పరిధిలోని కాలనీలా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. హెచ్ బీ కాలనీ చైతన్య నగర్ 2 బిహెచ్కె డిగ్నిటీ హౌసింగ్ కాలనీ చైతన్య నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ గుర్తింపు సాధించిన సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి ఘనంగా సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని. చైతన్య నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బోడ నరేష్, లక్ష్మి, రమేష్, పాల్ రాజ్, అంజయ్య, జ్యోతి, నజీమా, రజిని, విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.లి

# కొవిడ్ కేసుల కోసం జీజీహెచ్ లో ప్రత్యేక గదులు'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 28 (నిజం చెపుతాం):–కొవిడ్ బారిన పడిన వారి కోసం నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు సూపరింటెండెంట్ శ్రీనివాస్ పత్రికతో తెలిపారు. కొవిడ్ విజృంభిస్తున్న సమయంలో ముందస్తు చర్యలు చేపట్టినట్లుగా వెల్లడించారు. ఇందుకోసం జీజీహెచ్లో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశామన్నారు. వైద్య సిబ్బంది, పరికరాలు అందుబాటులో ఉంచామని వివరించారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును పరిశీలించిన కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 28 (నిజం చెపుతాం):– నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని 43వ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ బుధవారం పరిశీలించారు. సర్వే అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఇళ్ల సర్వేలో ఎలాంటి అవకతవకలు లేకుండా నిష్పక్షపాతంగా, ప్రభుత్వం నిర్దేశించిన గైడ్ లైన్స్ ప్రకారం సర్వేను పూర్తి చేయాలని ఆయన సర్వే సిబ్బందిని ఆదేశించారు.

# దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి





### - నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 28 (నిజం చెబుతాం)దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలని ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషుడని, తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి అని, ప్రతి పేద కుటుంబంలో వెలుగులు నింపిన మహనీయుడని అన్నారు. ఏ మనిషి అయిన విజయపథంలో నడవాలంటే అకుంఠితదీక్ష ఉండాలనీ, ఆయన మాటల్లో చెప్పడమే కాకుండా చేతలతో చేసి చూపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నందమూరి తారక రామారావు అన్నదాన ట్రస్టు అన్నదానం 2500 మందికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్ రెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, ఉమా మహేశ్వర రావు (చిన్నా), వంజరి ప్రవీణ్ కరిపే, వీరభద్రరావు అమర కుమార్, సురేందర్, సాంబశివరావు, నరసింహా రావు, సురేష్, సాయి సుధీర్, మల్లేశ్ గౌడ్, సాయి కుమార్, పూస రమేష్, దండెం నరేందర్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నార

# 'టీయూసీఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి'




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 28 (నిజం చెపుతాం):– నిజామాబాద్ లోని కోటగల్లి ఎన్ఆర్ భవన్లో జూన్ 1న నిర్వహించే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) నిజామాబాద్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. గత పోరాటాలను సమీక్షించుకుని, భవిష్యత్తును కార్యాచరణను రూపొందించుకోవడం కోసం, కొత్త జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు

# ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారు'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 28 (నిజం చెపుతాం):– పసుపు రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న ఎంపీ అరవింద్ బోర్డు సాధించడాన్ని ఓర్వలేక బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన జిల్లా బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ.. 2019 ఎన్నికల నాటి నుంచి అరవింద్ పసుపు రైతుల ధ్యేయంగా పసుపు బోర్డు సాధించే సంకల్పంతో ప్రతిరోజూ శ్రమించారని అన్నారు.

# ఎన్టీఆర్ జయంతి వేడుకలు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 28 (నిజం చెపుతాం):–స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు దేగాం యాదగౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా టీడీపీ ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సుభాష్ నగర్ ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# చిలక నగర్ లో నందమూరి తారక రామారావు 102వ జయంతి

### - పూలబాలలు వేసి నివాళులు అర్పించిన పబ్బతి శేఖర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 28 ( నిజం చెబుతాం )ఉప్పల్ చిల్కనగర్ డివిజన్ లోని బీరప్ప గడ్డ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నట రత్న నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా వారికీ పూల మాల వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ ఉప్పల్ నియోజకవర్గం నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి, డాక్టర్ రాంబాబు. కృష్ణ రెడ్డి మహేష్ రాజు స్వామి అనిల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు




జడ్చర్ల మే 28 (నిజం చెపుతాం)తెలుగు చలనచిత్రం రంగంలో అనేక సంచలనాలు సృష్టించి, రాజకీయంగా తెలుగు జాతి ఖ్యాతినీ ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు(%చీ=%)గారి 102 వ జయంతి సందర్భంగా జడ్చర్ల పట్టణము నేతాజీ చౌరస్తాలో నందమూరి తారక రామారావు అభిమాన సంఘం అధ్యక్షులు వెంకటరమణ గారి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.తెలుగుజాతి ఉన్నంతవరకు అన్న గారి పేరు అందరి మదిలో శాశ్వతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం అధ్యక్షులు వెంకట రమణ,నాయకులు కౌన్సిలర్ రమేష్, వెంకటయ్య మేస్త్రి,వసుంధర శ్రీను, పరమటయ్య, బాల్ చెన్నయ్య, జావిద్,శ్రీశైలం,వెంకటయ్య, చెన్నకేశవులు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ మహసేన నారాయణఖేడ్ ఆధ్వర్యంలో మేగా రక్తదాన శిబిరం





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 28(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పరిదిలో శ్రీరామ్ మహసేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరంఆపరేషన్ సింధూర్ విజయవంతం భారత యుద్ధ భూమిలో అసువులు బాసిన అమర జవానుల స్మ్రకర్థం నారాయణఖేడ్ లో శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో జూన్ ఆరో తారీకు ఉదయం 10 గంటలకు నారాయణఖేడ్ గవర్నమెంట్ హాస్పిటల్లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని శ్రీరామ్ సేన నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సేన నాయకులు రజనీకాంత్ సాయిరాం ప్రశాంత్ సుధాకర్ రాథోడ్ సంతోష్ సతీష్ కుమార్ ప్రవీణ్ కుమార్ శ్రీరామ్ సేన యువనాయకులు పాల్గొన్నారు.

# ప్రణాళికాయుతంగ కల్వర్ట్ పనులు పూర్తి చెయ్యాలి..

### - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



శేరిలింగంపల్లి మే 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా యుద్ధప్రతిపాదకన చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులలో భాగంగా హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆకస్మిత తనిఖీలో భాగంగా జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కల్వర్ట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే గాంధీ చొరవతో అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువవచ్చి ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం గోపీచెరువులో ఉన్న మురికి నీటిని తొలగించమని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా డ్రైనేజీ నీరు చెరువులో నిలవకుండా ఉంటుందని, డ్రైనేజీ నీటి వల్ల చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయిందని దోమలబారి నుండి ఉపశమనవుతుందని సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని హైడ్రా కమీషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు అందుకు రంగనాథ్ శానుకూలంగా స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైడ్రా సంబంధిత అధికారులు, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నటరాజ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాను నియత్రించి గోవధను అరికట్టాలి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 28(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గోవుల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్ఐ అరవింద్.. పోలీస్ సిబ్బందికి బుధవారం వినతి పత్రం అందజేస్తున్న పేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్.. మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. ఎర్ర శ్రీహరి సుభాష్ సురేష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు...

# మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం



శేరిలింగంపల్లి, మే 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణ రాష్ట్ర బీసీఐకి వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా సుఖ సంతోషాలతో జీవించి సమాజంలో బ్రతుకుతూ మంచి పేరు తెచ్చుకోవాలని భగవంతుని కోరుతూ ఆశీర్వదించారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తూ నిండుగా నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా మరియు అష్టైశ్వర్యాలతో సమాజ సేవ చేస్తూ చల్లగా బ్రతికి మంచి పేరు తెచ్చుకొని అమ్మానాన్నల పేరు నిలబెట్టాలని భగవంతుని కోరుతూ ఆశీర్వదించడం జరిగింది. శేరిలింగంపల్లి యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అందెల సత్యనారాయణ యాదవ్ రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా వర్ధిల్లాలని సమాజ సేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని భగవంతుని ప్రార్థించారు. మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకల్లో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న సత్యనారాయణ యాదవ్ అశోక్ ఆటో యూనియన్ కార్యదర్శి మరియు అభిమానులు యువ నాయకులు స్నేహితుల పాల్గొని పెద్దల ఆశీర్వదిస్తూ స్నేహితులు హ్యాపీ బర్తే అని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ పాత్ర కీలకమైనది

## - 31 న జలవిహార్ లో రజతోత్సవ వేడుకలు



సోమాజిగూడ ప్రెస్ క్లబ్ మే 28(నిజం చెప్తాం) తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం పాత్ర ఎంతో కీలకమైనదని ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం స్థాపించి 25 వసంతాలు గడుస్తున్న సందర్భంగా 31న నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో రజతోత్సవ సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో టి యు డబ్ల్యు జె హైదరాబాద్ నగర ఉపాధ్యక్షులు నారాయణ మల్లేష్ బాబు అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై టీయూ డబ్ల్యూ జె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్, ఫోరం సభ్యులతో కలిసి ఇందుకు సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం రజతోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను, విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చి తెలంగాణ ఉద్యమంలో టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించింది అన్నారు. మాక్ అసెంబ్లీ, ఛలో ఢిల్లీ, సాగర హారం, అసెంబ్లీ ముట్టడి వంటి కార్యక్రమాలను చేసిన ఘనత జర్నలిస్ట్ ఫోరందని తెలిపారు. ఉద్యమం చల్లబడ్డప్పు అల్లా టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించి ఉద్యమాన్ని ముందుకు నడిపిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ చేసిన ఉద్యమం మిగతా ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పి.యోగానంద్, జాయింట్ సెక్రటరి యార నవీన్ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, రాకేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీని కలిసిన కార్పొరేటర్ నాగేందర్ యాదవ్




శేరిలింగంపల్లి, మే 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – జిహెచ్ఎంసీ మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మీ గారిని జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి డివిజన్ లోని వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి, అలాగే డివిజన్ లోని పలు అభివృద్ధి పనులను కోరుతూ వినతిపత్రం అందజేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . అందుకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు సాయిశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్ ఉన్నారు.

# రిజర్వాయర్ మాకొద్దంటూ మాడ్గులలో రైతుల ధర్నా

## - అఖిలపక్షం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత..



మాడ్గుల మే 28 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న రిజర్వాయర్ వల్ల ఈ ప్రాంత రైతులకు ఎవరికి లాభం ఉండదని ఇక్కడ రిజర్వాయర్ వద్దని గత కొన్ని యేండ్ల నుండి నిరసన తెలుపుతున్న ఇటీవల కొంతమంది రైతులకు ఎకరాకు 8 లక్షల రూపాయల చొప్పున డబ్బులను వేయడం ఎంతవరకు సమంజసం అని రైతన్నలు ధర్నాకు దిగారు. బుధవారం మండల కేంద్రమైన మాడ్గుల తాసిల్దార్ కార్యాలయ ఆవరణ ముందు అఖిలపక్ష ఆధ్వర్యంలో రైతన్నలు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. రిజర్వాయర్ నిర్మాణం వల్ల ఇర్విన్,అజిలాపురం, నల్లచెరువు గ్రామాలకు చెందిన రైతుల పొలాలు నీటిలో మునుగుతున్నాయని వీరికి నష్టపరిహారం 8 లక్షల ఇవ్వడం వల్ల రైతన్నలు నష్టపోతున్న నేపథ్యంలో భూమికి భూమి ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున రైతన్నలు ధర్నా నిర్వహించారు.రోడ్డుపై బైఠాయించిన రైతన్నలకు పోలీసులు నచ్చుజెప్పి మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి ఇవ్వండి అంటూ చెప్పడంతో రైతన్నలు తాసిల్దార్ కార్యాలయం ముందు గంటసేపు నినాదాలు చేసి తాసిల్దార్ వినయ్ సాగర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్,బిజెపి,కమ్యూనిస్టు పార్టీ నాయకులతో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎండోమెంట్ కమిషనర్ ను కలిసిన గోల్కొండ జగదాంబ మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు...



గండిపేట్, మే 28 (నిజం చెపుతాం): వచ్చే నెల 26వ తేదీన బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవంలో పాల్గొనాలని రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ ఎస్. వెంకట్రావును గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు. బుధవారం ఎండోమెంట్ కమిషనర్ తోపాటు అడిషనల్ కమిషనర్ లు కృష్ణవేణి, శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ శేఖర్, ఈవో వసంత ను కలిసి సన్మానించి, ఆహ్వానించారు. ఆలయ కమిటీ చైర్మన్ కె. చంటిబాబు, కార్వాన్ కాంగ్రెస్ ఇన్చార్జి ఉస్మాన్, కమిటీ సభ్యులు నాగులపల్లి శ్రీకాంత్, సింగ జోగి గిరి, అనిత తో పాటు కాంగ్రెస్ నాయకులు పసుపులేటి శ్రీనివాస్, ఆకుల చంద్రశేఖర్, సంతోష్ గౌడ్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# ఇంజనీరింగ్ సీట్ల భర్తీపై అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

**- బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సి. మహేందర్...**

**- కళాశాలల యజమాన్యాలు ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని, ఫీజు నియంత్రణ చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాం...**

**- రాష్ట్ర ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ కు వినతిపత్రం...**



గండిపేట్, మే 28 (నిజం చెపుతాం): ఇంజనీరింగ్ సీట్ల భర్తీపై అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కళాశాలల యజమాన్యాలు ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని ఫీజు నియంత్రణ చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు సి. మహేందర్ అన్నారు. బుధవారం మాసబ్ ట్యాంక్ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఇంజనీరింగ్ కాలేజీల సీట్ల భర్తీ అవకతవకలపై, ఫీజు నియంత్రణ చేపట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం కు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్ల భర్తీ ప్రక్రియ పై అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డొనేషన్ల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ, కళాశాలల యాజమాన్యాలు ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. విద్యారంగం వ్యాపారంగా మారిపోతున్న ఈ పరిస్థితిని వెంటనే నియంత్రించాలని నిర్దిష్ట నిబంధనలతో పాటు ఫీజు నియంత్రణ కమిటీలు కఠినంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంజనీరింగ్ సీట్ల భర్తీలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆన్లైన్ కౌన్సిలింగ్ ప్రక్రియను మరింత మెరుగుపరచాలని, ఎలాంటి అన్యాయాలు చోటు చేసుకోకుండా విద్యార్థులకు న్యాయం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. విద్య వ్యవస్థలు అవినీతిని సహించబోమని అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని బీజేవైఎం హెచ్చరించింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుండే గణేష్, ఉపాధ్యక్షులు అంబాటి తరుణ్ రెడ్డి, లడ్డు యాదవ్, కోశాధికారి యోగి సింగ్, సెక్రటరీ ప్రవీణ్, అధికార ప్రతినిధి శివచంద్రగిరి, గోల్కొండ జిల్లా అధ్యక్షులు నితిన్ నందాకర్, స్టేట్ ట్రైనింగ్ సెల్ కన్వీనర్ చిలుకూరి సుధీంద్ర, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సౌరబ్, ఉదయ్, చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రవణ్, కార్యకర్తలు సచిన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కంఠ మహేశ్వర స్వామి ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక



మాడ్గుల మే 28 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని అవురుపల్లి నల్లవారి పల్లి గ్రామాల గౌడన్నల కులదేవుడు స్వయంభు శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయ నూతన నిర్మాణ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు గౌడ సంఘం నాయకుడు గౌని నరసింహ గౌడ్ చెప్పారు. ఆలయ నూతన కమిటీ ముఖ్య సలహాదారులుగా మారుపాకుల దేవుని రాములు గౌడ్, గౌని నారాయణ గౌడ్, గౌని లాలయ్య గౌడ్, బాలమోని గుండాలు గౌడ్, బాలమోని కృష్ణయ్య గౌడ్, చింతపల్లి రాములు గౌడ్,జెల్ల బాలయ్య గౌడ్,జెల్ల జంగయ్య గౌడ్,గౌని నిరంజన్ గౌడ్ లు,ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ గా బాలమోని రవికుమార్ గౌడ్,వైస్ చైర్మన్ గా గజ్జె కృష్ణయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా బాలమోని మల్లేష్ గౌడ్, గౌని చిన్న నరసింహ గౌడ్, కోశాధికారిగా అల్వాల వెంకటయ్య గౌడ్, ఎలగొండ్ల వెంకటయ్య గౌడ్, కార్యదర్శులుగా చింతపల్లి అంజయ్య గౌడ్,జెల్ల కృష్ణయ్య గౌడ్, సహాయ కార్యదర్శులుగా కొత్తపల్లి జంగయ్య గౌడ్,గౌని సురేష్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా బాలగోని యాదయ్య గౌడ్, కొమగోని నరసింహ గౌడ్ బాలగోని వెంకటయ్య గౌడ్, బాలగోని శ్రీశైలం గౌడ్ వీరితో పాటు మరికొంత మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కంఠ మహేశ్వర స్వామి ఆలయ నూతన నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు గౌరవ అధ్యక్షుడు గౌని నరసింహ గౌడ్ తెలిపారు.ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక అనంతరం ఆవురుపల్లి, నల్లవారి పల్లి గ్రామాల తాటివానంలో స్వయంభుగా వెలిసిన శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయ నూతన నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో స్థల దాత దశరథ గౌడ్, తదితర గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్టు వారు చెప్పారు.

# నీడలేని పేదవాడి కలను నెరవేర్చిన ప్రభుత్వం



పాలేరు, మే 28 ( నిజం చెపుతాం న్యూస్) నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణి చేసిన మండల అధికారులు, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాజీ జడ్పీటీసీ మీసా ముత్తయ్య , కొడాలి గోవిందరావు ,మీసా నాగేశ్వరరావు, పాల్గొని వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం 10 సంవత్సరాలు ప్రజలను మభ్య పెడుతూ గ్రామం లో ఒక్క డబల్ బెడ్రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని, మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాట తప్పని, మడిమ తిప్పని, అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో అర్హులైన బీద ప్రజలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణం, రెవెన్యూ, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కంకణం కట్టుకున్నారని, మొదటి విడతలో ఇల్లు రాని వారు నిరాశ పడొద్దని దఫాలా వారీగా అందరికి ఇళ్లు మంజూరు అవుతాయని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ..

## - మాట తప్పని, మడిమ తిప్పని ప్రభుత్వం




పాలేరు, మే 28 ( నిజం చెప్తాం న్యూస్ )నేలకొండపల్లి మండల కేంద్రం లోని రైతు వేదిక లో జరిగిన కార్యక్రమంలో పైనంపల్లి, నేలకొండపల్లి గ్రామాలకు చెందిన అర్హులైన వారికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లపట్టాలను రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా ప్రభుత్వం లో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, వంగవీటి నాగేశ్వరరావు, జెర్రిపోతుల అంజని, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- సీఐ కమలాకర్**




జడ్చర్ల మే 28 ( నిజం చెపుతాం జడ్చర్ల మండల కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్స్ షాపుల్లో మంచి క్వాలిటీ విత్తనాలు రైతులకు అందించాలని జడ్చర్ల సిఐ కమలాకర్ సూచించారు. ఎవరైనా కల్తీ విత్తనాలు రైతులకు అమ్మినచో వారిపై చట్టరిత చర్యలు తీసుకుంటామని జడ్చర్ల సిఐ కమలాకర్ తెలిపారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు102 వ జయంతి వేడుకలు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్న నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషమని పార్లమెంటరీ అడా కమిటీ సభ్యులు వాసిరెడ్డి చలపతిరావు తెలుగుదేశం కుటుంబ సభ్యులు...తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకునిగా... పేదల పాలిట పెన్నిధిగా .....రైతన్నలకు అండగా..... కార్మిక సోదరులకు దన్నుగా.... అభిమానులకు ఆరాధ్య దైవంగా... నిలిచిపోతుంది మీ ఘన చరిత్ర...ఈ కార్యక్రమంలో మండల నాయకులు మళ్లీ డి లోకేష్ సీనియర్ నాయకులు ముసునూరి చంద్రావు సీనియర్ నాయకులు మళ్లీ డి లాలయ్య తాత రామారావు పాలవాది సుధాకర్ మద్దెల భద్రయ్య ఉప్పలపాటి రాంబాబు మల్లికార్జున్ దారపనేని హరి మానుకొండ ఉమాకర్ అన్నగారి అభిమాని వేముల లక్ష్మయ్య జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు జి రాము వెంకటేశ్వర్లు అన్నగారి అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్.తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. తొలి కాన్పులో కూడా మగ బిడ్డ..చాలకాలం గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లోనే పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ సతీమణి. పర్యవేక్షించిన డి సి హెచ్ ఎస్ డ్యాక్టర్. రవిబాబు.ప్రభుత్వ వైద్యం పై నమ్మకం పెంచిన కలెక్టర్ చర్య.కార్పొరేట్, ఇతర పెద్ద హాస్పిటల్స్ ను వదిలి కేవలం సి హెచ్ సి లో కాన్పు చేయించుకోవడం తో ప్రభుత్వ వైద్యం లో కింద స్థాయి వరకు ఎలా బలోపేతం అయ్యాయో ఈ సంఘటన రుజువు చేస్తుంది..

# మానవత్వం చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్.

**- లక్ష రూపాయలను డిపోలో అప్పగించిన మహేష్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఇల్లటూరి మహేష్ మంగళవారం మణుగూరు నుండి అమలాపురం డ్యూటీకి వెళ్లి తిరిగి మణుగూరు డిపో కి బయలుదేరి వస్తున్న క్రమంలో బస్సులో ప్రయాణిస్తున్న అశ్వరావుపేటకు చెందిన ప్యాసింజర్ లక్ష రూపాయలు నగదు ఉన్నటువంటి పర్సు బస్సులో పడిపోవడంతో, ఈ విషయాన్ని బాధితుడు ఆర్టీసీ అధికారులకు తెలియజేయడంతో మహేష్ బస్సులో తనిఖీ చేయగా దొరికిన పర్సును గమనించిన డ్రైవర్ మహేష్ దానిలో లక్ష రూపాయలు నగదు ఉండడంతో వాటిని మణుగూరు డిపోసెక్యూరిటీ అధికారులకు అప్పగించాడు. బుధవారం ఉదయం బాధితుడికి లక్ష రూపాయలు అందజేసిన ఆర్టీసీ అధికారులు. పోగొట్టుకున్న లక్ష రూపాయలను తిరిగి ప్యాసింజర్ కు అందజేసిన డ్రైవర్ మహేష్ ని, ప్యాసింజర్, మరియు ఆర్టీసీ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.




# జలమండలి జోన్ 3 ప్రాజెక్టు వర్క్ తో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు...

**- సంవత్సరం కాలంగా పట్టించుకోని అధికారులు...**
**- చివరికి గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు...**
**- ట్రాఫిక్ పోలీసుల కు హర్షం వ్యక్తం చేస్తూ సెల్యూట్ చేసిన స్థానికులు...**





గండిపేట్, మే 28 (నిజం చెపుతాం): జలమండలి జోన్ త్రి ప్రాజెక్టు చేపట్టిన వర్క్ తో వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. గత రెండు సంవత్సరాలుగా పురాణాపూల్ జియాగూడ 100 ఫీట్ రహదారిలో డ్రైనేజీ పెద్ద పైపులైన్ల పనులు కొనసాగుతున్నాయి. అయితే 100 ఫీట్ రహదారిలో వన్ సైడ్ మొత్తం పనులు నత్త నడకన జరుగుతుండడంతో ట్రాఫిక్ ను వన్ సైడ్ లోనే అనుమతిస్తున్నారు. అయితే జియాగూడ మేకల మండి వద్ద గత ఎనిమిది నెలల నుంచి వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. అంతేకాకుండా వన్ సైడ్ వాహనాలను అనుమతించడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. దీంతో వాహనదారులు ప్రాణ సంకటంగా బిక్కుబిక్కుమంటూ నెమ్మదిగా వెళుతున్నారు. ఈ క్రమంలో సంబంధిత పనులు చేపట్టిన అధికారుల కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికిని పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా వన్ సైడ్ వాహనాలు వెళ్లడంతో రోజురోజుకి ట్రాఫిక్ పోలీసులు కూడా నాన తంటాలు పడుతున్నారు. అయితే హైకోర్టు జడ్జీలు ఈ రహదారి గుండానే వెళుతుండడంతో వారికి కూడా ఇబ్బందులు అవుతున్నట్లు స్థానికులు వాపోయారు. అయితే ఇక్కడ జరిగినటువంటి పైపులైను పనులతో పెద్దపెద్ద గుంతలుగా ఏర్పడడంతో రహదారిలో, చివరికి లంగర్ హౌస్ ట్రాఫిక్ పోలీసులు గుంతలను పూడ్చుతున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో దోమలు, ఈగలు వర్ణనాతీతం అని స్థానిక మహిళలు సదర్ కాంట్రాక్టర్ పై మండిపడుతున్నారు. అంతేకాకుండా ఇప్పటికే ఈ పనులతో ముగ్గురు కూలీలు చనిపోయారని ఇంకా ఎంతమంది చనిపోతే ఈ పనులు పూర్తి అవుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే పనులను వేగవంతంగా చేపట్టి రోడ్లను వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ క్రమంలో ప్రధాన రహదారి గుంతల మయంగా కావడంతో వర్షం నీరు పేరుకుపోయింది. ఉదయం, సాయంత్రం, రాత్రివేళలో అయితే నిత్యం ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడడంతో చివరికి రెండోవైపు పనులు జరిగిన గుంతలలో స్వయంగా ట్రాఫిక్ పోలీసులే చివరికి సుమారు 20 లారీల మట్టిని పూడ్చి వాహనాలను అనుమతిస్తున్నారు. ఇప్పటికైనా జలమండలి జోన్ 3 ప్రాజెక్టు వర్క్ లను వెంటనే వేగవంతంగా పూర్తి చేయాలని అటు స్థానికులు ఇటు వాహనదారులు కోరుతున్నారు. పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు కూడా తెలిపారు.

# నకిలీ విత్తనాల అమ్మితే షాపులు సీజ్

**- నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని: ఎస్సై వెంకన్న**

బోనకల్, మే 28. నిజం చెపుతాంనాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని బోనకల్లు ఎస్సై వెంకన్న అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా ఏసీపీ రహెమాన్ పర్యవేక్షణలో వ్యవసయశాఖ (ఏవో) వినయ్,(ఏ ఈ ఓ) హరికృష్ణ తో కలిసి మండలంలోని విత్తనాలు %ఒ% ఎరువుల దుకాణాలలో, గోడౌన్లలో సంయుక్తంగా అకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరి చలాన్‌లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు.రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ ..కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయిచవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహారించవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని రైతులకు, ప్రజలకు సూచించారు.



# బంగారం షాపులో చోరీ చేసిన అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 28 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం డిఎస్పి ఆఫీసులో మీడియా సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో మణుగూరు మెయిన్ రోడ్ నందు గల శ్రీవారి జువెలర్స్ షాపులో ఒక్కరు మాత్రమే ఉండడం గమనించి ఒక వ్యక్తి మాస్క్ వేసుకొని షాపు లోపలికి వెళ్లి షాప్ లో పనిచేస్తున్న ఆమెతో మాటల్లో పెట్టి షాపులో నుండి బంగారు ఆభరణాలు సుమారు132 గ్రా గల బాక్స్ ను దొంగిలించడం జరిగింది. షాపు యజమాని అయిన దేవతా శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై మేడ ప్రసాద్ మరియు సిసిఎస్ ఎస్సై రామారావులు మూడు బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం సీసీటీవీ ఫుటేజీ, లాడ్జిలు వెతకడం ప్రారంభించడం జరిగింది. ఈ క్రమంలో నిన్న 27.05.25 న ఎస్సై ప్రసాద్ తన సిబ్బంది రామారావు, కొర్ర బాలు లతో హనుమాన్ టెంపుల్ దగ్గర్లో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి పోలీసు వారిని చూసి భయపడి పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని వెంబడించి, పట్టుకొని విచారించగా తన పేరు గొర్రెల సత్యనారాయణ %=/శీ% ఆకివీడు, భీమవరం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వాడని చెప్పి తాను మణుగూరు శ్రీవారి జువెలరీ షాప్ లో చేసిన దొంగతనం ఒప్పుకొని అందులో నుండి తీసిన బంగారం చైన్లు -6 నల్లపూసల గొలుసు-1 బేబీ రింగ్స్ 5 సుమారు 132 గ్రాముల బరువుగలవి తీసి చూపించినాడు, అంతేగాక తాను అంతకుముందు వరంగల్ సాయి గణేష్ జువెలరీ షాపులో దొంగతనం చేసిన చిన్న చిన్న బంగారం చెవి కమ్మలు 20 జతలు సుమారు 30 గ్రాములు కూడా చూపించినాడు గొర్రెల సత్యనారాయణ సుమారు 35 పైగా రెండు రాష్ట్రాలలో బంగారు షాపులలో దొంగతనం కేసులు నమోదు అవ్వడం జరిగింది.మణుగూరు, వరంగల్ తో పాటు తిరుపతి, కర్నూల్లో కూడా దొంగతనాలు చేసినట్టు నేరాలు ఒప్పుకోవడం.ఈరోజు నిందితున్ని మణుగూరు కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుంది.ఇట్టి కేసు ఛేదించిన ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై మేడ ప్రసాద్, సిసిఎస్ ఎస్సై రామారావు మరియు మణుగూరు సిబ్బంది రామారావు, బాలు సిసిఎస్ సిబ్బంది వెంకట్ నారాయణ, విజయ్ లను మణుగూరు డిఎస్పి అభినందించడం జరిగింది.ఇటీవల కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున ఎవరైనా ఊరు వెళుతున్నప్పుడు పోలీస్ లకు తెలియజేయాలి. అదేవిధంగా ఇంట్లో విలువైన వస్తువులు, ఆభరణాలు లేకుండా చూసుకోవాలి. ప్రజలందరూ వారి ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అని డి.ఎస్.పి సూచించారు.

# రైల్వే ట్రాక్ లో భూములు కోల్పోయి పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు భద్రాద్రి పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ లో భూములు కోల్పోయిన మణుగూరు మండలానికి చెందినగాంధీనగర్, సుందరయ్య నగర్, కాళీమాత ఏరియా, శేషగిరి నగర్, కీ చెందిన 24 మంది పెండింగ్ లో ఉన్న భూ నిర్వాసితులకు 1 కోటి 32 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు ఎమ్మార్వో అద్దంకి నరేష్ మాట్లాడుతూ గతంలో భద్రాద్రి పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ లో భూములు కోల్పోయిన కుటుంబాలకు రైల్వే ప్యాకేజ్ వచ్చిందని ఒక 24 మంది కుటుంబాలకు అనువార్య కారణాలవల్ల వారి ప్యాకేజీ పెండింగ్లో ఉన్న కారణంగా నన్ను సంప్రదించి వారి సమస్యలు చెప్పుకోగా వెంటనే మండల అధికారులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సర్వే చేపించి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి చెప్పి భూమిని కోల్పోయిన 24మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల 50వేల రూపాయలు నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకోవడం జరిగింది అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలకు ఎంతటి సమస్య వచ్చిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడానికి కృషి చేస్తానని తెలియజేశారు అనంతరం లబ్ధిదారులు కష్టమని ఆశ్రయించిన వెంటనే స్పందించి మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లి 24 మంది కుటుంబాలకు న్యాయం చేసిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు ఎమ్మార్వో అద్దంకి నరేష్ మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి టౌన్ అధ్యక్షులు శివ సైదులు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సౌజన్య మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ మణుగూరు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మహిళ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ



పాలేరు, మే 28 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం రైతు వేదిక లో జరిగిన కార్యక్రమంలో కొనాయిగూడెం, శంకరగిరి తండా, ముతాపురం, అమ్మగూడెం గ్రామాలకు చెందిన అర్హులైన వారికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లపట్టాలను రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు నెలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా ప్రభుత్వం లో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, పెంటమళ్ళ పుల్లమ్మ, నేలకొండపల్లి తహాశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎర్రయ్య, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయిని పట్టుకున్న జూలూరుపాడు పోలీసులు







**- సి ఐ ని ఎస్ ఐ ని సిబ్బందిని అభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్**

**- మత్తు పదార్థాల రవాణా చేసే వారిని సహించబోమని హెచ్చరిక**

భద్రాద్రి కొత్తగూడెం మే 28 (నిజం చెపుతాం న్యూస్): వైరా నియోజకవర్గ ప్రతినిధిజూలూరుపాడు స్టేషన్ పరిధిలో పడమట నర్సాపురం లో వాహన తనిఖీలలో భాగంగా సుమారు నాలుగు కోట్ల పదిహేను లక్షల రూపాయల విలువ చేసే నిషేదిత గంజాయిని స్వాదీనం చేసుకున్న జూలూరుపాడు పోలీసులు మంగళవారం సాయంత్రం 6.10గంటలకు విశ్వసనీయ సమాచారం మేరకు జులూరుపాడు పోలీసులు మరియు సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని పడమట నర్సాపురం గ్రామ పంచాయతి ఆఫీస్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో %ఎ= 55కూఎ%7375 అను నంబరుగల ఐసర్ వ్యాన్ ను ఆపితనిఖీ చేయగా 830.540 (ఎనిమిది క్వింటాల ముప్పై కిలోల ఐదు వందల నలభై గ్రాములు) ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది సుమారుగా 4,15,27,000/-రూపాయల విలువ గల ఇట్టి గంజాయిని జులూరుపాడు మండల పోలీసులు స్వాదీనం చేసుకోవడమైనది ఐసర్ వ్యానులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో తులసిపాక గ్రామం నుండి అట్టి నిషేదిత గంజాయిని లోడ్ చేసుకొని భద్రాచలం,కొత్తగూడెం, ఖమ్మం,హైదరాబాద్ మీదుగా ఢిల్లీకి తరలిస్తున్నట్లు విదారణలో తేలిందిఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు మరియు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన ఐసర్ వ్యాను వాహనమును మరియు రెండు మొబైల్ ఫోన్లు కూడా సీజ్ చేయడం జరిగినదిపట్టుబడిన ఇద్దరు వ్యక్తుల వివరాలు%ూ%1)బస్రామ్,%ా/శీ% పూల్ సింగ్,41%ఎతీం%, వృత్తి: డ్రైవర్, %ఎ/వ%,బాసినైకపుర,హతద్ కరి,టెండ్ జిల్లా,మధ్యప్రదేశ్ రాష్ట్రం%ూ%2)రామ్ కుమార్ ఏ రామ్ కుమార్ అజారయ్య,%ా/ా%చెదలాల్,46%ఎతీం%,వృత్తి డ్రైవర్,%=/శీ%బర్ల గ్రామం,టెండ్ వల్లా,మధ్యప్రదేశ్కొనుగోలు చేసిన వ్యక్తుల వివరాలు:%ూ%3) ప్రదీప్ రాంసేవక్ శర్మన్/%ఏ%రాంసేవక్ శర్మ,25%ఎతీం%,శంకర్ పురా గ్రామం,మురేనా జిల్లా,మధ్యప్రదేశ్%ూ%4),దీపక్ చౌదరి,ఢిల్లీఅమ్మిన వ్యక్తుల వివరాలు:%ూ%5) కిలో శంకర్ తండ్రిపేరు కొమ్ము 32సం ఏర్జీ,%=/శీ% నావ గూడెం రామవారం మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా%ూ%6)వంతల బాబూరావు,%=/జ%ఒడియా కాంప్ చింతూర్ మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా%ూ%7),రామారావు,%=%/0,అల్లూరి సీతారామరాజు జిల్లా%ూదీ%),రాములు,%=/శీ%అల్లూరి సీతారామరాజు జిల్లా%ూ%9),కిలో సాయి బాబు,తండ్రిపేరు కొమ్ము,28 సం ఏర్ట్,%=/ఖ% నావగూడెం రామవారం మండలం,అల్లూరి సీతారామరాజు జిల్లాప్రభుత్వ నిషేధత గంజాయి అక్రమ రవాణాను జిల్లా పోలీసులు సమర్ధవంతంగా అడ్డుకోవడం జరుగుతుంది 2024 సంవత్సరంలో 112 కేసులలో 80,78 కేజీలు,2025 సంవత్సరంలో ఇప్పటివరకు 3002 కిలోల నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగినది నిందిత గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను చాఖశక్యంగా పట్టుకున్న జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సై రవి,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్, మరియు సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు ఎస్పీ రోహిత్ రాజ్ మీడియా ద్వారా మాట్లాడుతూ నిషేధిత అక్రమ గంజాయి రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను సైతం ప్రభుత్వం జప్తు చేసుకుంటుందని మునుముందు మత్తు పదార్థాల రవాణా మరియు అమ్మకం కొనుగోలు జరిపినటువంటి వారిని సహించబోమని హెచ్చరించారు.

# యుగపురుషుడు నందమూరి తారకరామారావు



**- ఘనంగా నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు.**

బోనకల్: మే 28. నిజం చెపుతాం:నటసార్వభౌమ, తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. మండల ఉపాధ్యక్షులు మరీదు బరకయ్య జండా ఆవిష్కరణ చేయగా, సీనియర్ నాయకులు పాటిబండ్ల సుబ్బారావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ 1923 సంవత్సరంలో నిమ్మకూరులో జన్మించిన ఎన్టీఆర్, ఆరు కోట్ల మంది ఆంధ్రుల అందగాడిగా, సినీ ప్రపంచంలో తిరుగులేని రారాజుగా వెలుగొంది, తదనంతరం 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, 9 నెలల కాలంలో అధికారంలోకి వచ్చి కూడు గూడు గుడ్డ నినాదంతో పరిపాలన కొనసాగించారని, అన్ని వర్గాలకు రాజకీయ ప్రవేశం కల్పించడంతోపాటు, రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలలకు ఆస్తిలో సమాన హక్కు, రైతులకు 50 హార్స్ పవర్ ఉచిత విద్యుత్తు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, లాంటి సంస్కరణలతో పరిపాలన కొనసాగించి తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. ప్రపంచం నలుమూలల తెలుగువారి ఖ్యాతిని విస్తరింప చేశారని, తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగు వారి గుండెల్లో ఎన్టీఆర్ నిలుస్తారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు మండేపూడి గొర్కే గంగుల శ్రీనివాసరావు, సంద్ర ప్రసాద్ వట్టికుండ నవీన్,వనమా అశోక్ ఎస్ కే అఫ్రాన్, ఎస్ కే ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టిస్తూ ఆ సంపద సంక్షేమ పథకాల ద్వారా పేదలకు పంచుతున్నాం

**- ఆలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి..... డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**- ఆలయ అభివృద్ధి కోసం 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలు మంజూరు**

**- స్వామి ఆశీస్సులతో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు**

**- ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం.**



ఖమ్మం/ముదిగొండ : మే 28. నిజం చెపుతాం:ముందుగా యడవల్లి చేరుకున్న బట్టి విక్రమార్కుడు మహిళలు బోనాలతోని గజమాలతోనే కోలాటం వేస్తూ పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగా నంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగాఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రజలు ఆరాధ్య దైవంగా శ్రీ యోగా నంద లక్ష్మీ నరసింహ స్వామిని కొలుస్తున్నారని తెలిపారు. దేవాలయంలో ఉన్న ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని దేవాలయంలో నిత్య పూజ నిమిత్తం ఉంచి కళ్యాణ సమయంలో తీసుకొని వచ్చేవారని డిప్యూటీ సీఎం తెలిపారు శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆశీర్వాదంతో తన ఎన్నికల ప్రచారం ప్రారంభమయిందని, ఆ స్వామి వారి ఆశీస్సులతో నేడు ఆలయ అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలను ప్రభుత్వంచే మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. దేవాలయంకు కేటాయించిన అభివృద్ధి నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఆలయ పునర్నిర్మాణం పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి కావాలని, స్వామి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రార్థిస్తూ యాగం నిర్వహించామని అన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలుపగా అధికారులు కొంత ఆందోళన చెందినప్పటికీ, దేవుని కార్యక్రమానికి ఆటంకాలు ఆ స్వామి తొలగిస్తారని భావించామని, అదే విధంగా నేడు వర్షం లేదని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో ఋతుపవనాలు ముందస్తుగా వచ్చాయని తెలిపారు. ప్రజల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలకు వడ్డి లేని రుణాలు, 22 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 12 వేల 500 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు చేపట్టామని అన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా 12 వేల రూపాయలు పెంచి అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద కూలీలకు 12 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. లిఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సంబంధిత అధికారులు, ముదిగొండ మండల అధ్యక్షుడు బుల్లెట్ బాబు, జిల్లా నాయకులు మల్లెల అజయ్ ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో మే 28 (నిజం చెప్పుతం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారంషౌరంగాపూర్, జామ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పి.ఎస్.సి.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ధాన్యం తూకం, లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలి ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న హమాలీలతో పాటు ప్రతి కేంద్రంలో మరో 20 మంది అదనపు కూలీలను సమకూర్చి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. వరి ధాన్యం కొనుగోలు పై ఎటువంటి అపోహలకు లోనుకావద్దని, రైతులందరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు.అనంతరం జామ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ధాన్యపు తేమ శాతం, తూకం ప్రక్రియలను పరిశీలించారు. మిల్లర్లు ధాన్యంలో కోత విధిస్తున్నారని రైతుల నుంచి ఫిర్యాదు రావడంతో, కలెక్టర్ మిల్లర్‌తో మాట్లాడి అటువంటి చర్యలు తగవని స్పష్టంచేశారు. ధాన్యంలో ఎటువంటి కోతలూ లేకుండా, తూకం వేసి, తక్షణమే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, జిల్లా మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ శ్రీదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో



ఇచ్చోడ మే 28(, నిజం చేపుతాం)ఇచ్చోడ మండలం కామగిరి ఉపాధి హామీ పనులను ఎంపీడీవో లక్ష్మణ్ సార్ గారు పరిశీలించారు. వేసవి నేపథ్యంలో ఉపాధి కూలీలందరూ ఉదయాన్నే పనికి రావాలని సూచించారు. కొలతల ప్రకారం పనిచేయాలని, పనికిరాని వారి పేర్లను మాస్టర్లో వేయరాదని సిబ్బందితో మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఏమైన సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# ఎన్టీఆర్ యంతి వేడుకలు



ఇచ్చోడ మే 28,(నిజం చెపుతాం) ఇచ్చోడ వ ం ం డ ల ం అ డే గా వ ం ( కే ) గ్రామంలో నందమూరి తారక రామారావు గారికి జన్మదిన వేడుకలు రేసు పోతరెడి గారి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించకోవడం జరిగింది.తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరణ వేడుకలుతో పాటు ఎన్టీఆర్ ఫోటోకు పూలమాల వేసి పూజ చేశారు.ఎన్టీఆర్ తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్ అని కోరారు. తెలుగు సంస్కృతి, సినిమా, సమాజ సేవలో తనదైన ముద్రవేశారాని గుర్తు చేశారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదాన్ని శ్వాసగా చేసుకుని ప్రజల గుండెల్లో దేవుడుగా నిలిచారని పోతా రెడ్డి మాట్లాడుతూ, ఆయన ప్రతి అడుగు నేటి తరానికి మార్గదర్శి అన్నారు.ఈ కార్యక్రమంలో రేపు పోత రెడ్డి, బర్కుంట శంకర్, కుంట ప్రశాంత్, శ్రీను, ఉదయ్ కుమార్, లక్ష్మణ్, చిట్యాల భూమన్న,లక్ష్మన్న, దినకర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటిలో యువకుడు గల్లంతు



ఇచ్చోడ( నిజంచెపుతాం న్యూస్) జైనథ్ మండలంలోని భారీ వర్షం కూరవడం వల్ల తర్ణం బ్రిడ్జిపై నుండి వరదపు నీరు ఉద్భతంగా ప్రవహిస్తోంది. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన దత్తు (30) సంవత్సరాల వయసు గల యువకుడు మంగళవారం రాత్రి బైక్ పై వస్తుండగా నీటి ప్రవాహంలో కొట్టుకపోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు బుధవారం ఉదయం అతడి కోసం గజఈతగాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం బ్రిడ్జి పైనుంచి రాకపోకలు నిలిపికేశారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 28 (నిజం చెపుతాం) భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రానున్న నాలుగు రోజులు ఉత్తర తెలంగాణా జిల్లాలలో ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నదులు, వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ తీగలు తెగినట్లయితే లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినపుడు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అత్యవసర అవసరాల కోసం జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 63056 46600 ను సంప్రదించాలని, రైతులు తమ పంటలను సురక్షితంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా కురిసే ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయతీ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

# ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



అదిలాబాద్ మే 28,(నిజం చెపుతాం న్యూస్) తేలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. గాలి పల్లి నాగన్న మాట్లాడుతూ తెలుగు జాతి సమాజసేవలో తనదైన ముద్రవేశారని గుర్తు చేశారు. ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ అల్లూరి రాజిరెడ్డి ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు గాలిపల్లి నాగన్న,మండల అధ్యక్షులు జక్కుల సుభాష్,పట్టణ అధ్యక్షురాలు తోకల గంగమ్మ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఖదరపు దేవదాస్,గంగారెడ్డి, అర్జున అబ్బాయి, సతీష్, ప్రమోద్,లాస్మాన, ఓమన్న, శ్రీనివాసరెడ్డి, అంబుబాయి, రూపబాయి, పెంటన్న భారత్ .తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 28 (నిజం చెపుతాం)బాసర: రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ)లో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ ఆర్జీయూకేటీ బాసర (1500 సీట్లు), మహబూబ్‌నగర్ (180 సీట్లు) కేంద్రాల్లో ఇంజనీరింగ్‌లో 6 సంవత్సరాల సమీకృత కోర్సుకు అడ్మిషన్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008లో గ్రామీణ పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు ఆర్జీయూకేటీని స్థాపించామని, అప్పటి నుంచే వేలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ చదివి ఉపాధి అవకాశాలను సొంతం చేసుకుంటున్నారని తెలిపారు.విద్యార్థులు నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ %షషష.తీస్త్రబన్.ఖఎ.అఅ% ను సందర్శించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఓయస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, కన్వీనర్ డా. చంద్రశేఖర్, కో కన్వీనర్ డా. దేవరాజు, అసోసియేట్ డీన్ డా. విటల్, మంతపురి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన నిరు పేదలందరికీ అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.**

**- అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు.**






ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 28 (నిజం చెప్పుతం)మంగళవారం సాయంత్రం హైదరాబాదు నుంచి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు లతో కలిసి సి ఎం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అన్ని జిల్లాలలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించే అధికారులు, మిల్లర్లపై చర్యలకు ఉపేక్షించవద్దని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం 64.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఇందుకు 12,184 కోట్లు చెల్లించామని అన్నారు. ఇప్పటికే 90 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. ధాన్యం కొన్న 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నియంత్రించాలని సి ఎం అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు స్వయంగా విత్తన దుకాణాలను తనిఖీలు చేస్తూ నకిలీ విత్తనాలను నియంత్రించాలని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకం దారులపై పిడి చట్టం నమోదు చేయాలని తెలిపారు. పంటల సాగుకు తగినన్ని విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎక్కడ కూడా విత్తనాల ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఒక మండలం చొప్పున అమలుపరిచిన భూభారతి చట్టం విజయవంతం అయిందని, త్వరలోనే పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని అన్నారు. జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు భూభారతి మూడవ దశ గ్రామ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కలెక్టర్లది కీలక బాధ్యత అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తున్నామని, నిర్మాణ ధరలను నియంత్రించేందుకు మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి నిర్మాణ సామాగ్రి, మ్యాన్ పవర్ ధరలను నియంత్రణలో ఉంచాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని తెలిపారు. నిర్మాణంలో అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగించి నిర్మాణ ఖర్చులను తగ్గించాలని సూచించారు. అన్ని జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు ఈనెల 29, 30వ తేదీలలో ఆయా జిల్లాలలో పర్యటించి సమీక్షలు నిర్వహించి 1వ తేదీ లోపు నివేదికలను అందించాలన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సి ఎం ఆదేశించారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలలో సరిపడినన్ని మందులు, తగినంత మంది వైద్యులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కలెక్టర్లంతా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో 1 లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అధికారులంతా కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది



మహబూబాబాద్ మే 28 టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు,సేకరణ రవాణా పై కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు, రైతులు అధైర్యపడవదని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలని,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు బుధవారం ఆయన జిల్లాలోనీ మరిపెడ మండలం తండ ధర్మారం, పెద్ద వంగర మండలం పోచంపల్లి, గంట్లకుంట , చిట్యాల, తొర్రూరు మండలం మాటేడు గ్రామలలోనీ ధాన్యం కొనుగోలు, కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు,ఈ సందర్భంగా ఆయన జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన అందుకు అనుగుణంగా కేంద్రాల నిర్వహణ చేశామని, రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయుటకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు, అదనపు కలెక్టర్, తాను స్వయంగా తిరగడం జరుగుతుందన్నారు ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని ఆయన సూచించారు,రానున్న ఒకటి రెండు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు,టార్పాలిన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు సివిల్ సప్లై, సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర సంస్థల ఆధ్వర్యంలో నడిచే కొనుగోలు కేంద్రాలలో లక్ష్యానికి చెరువలో ఉన్నామని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని కోరారు, ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్నచోట సంబంధిత అధికారులతో ఆయన స్వయంగా మాట్లాడి వెంటనే ధాన్యాన్ని తరలించుటకు తగు ఆదేశాలు జారీ చేశారు రైతులకు సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా వారి ఖాతాల్లో జమ అయ్యేవిధంగా సంబంధిత శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు చివరి దశలో ఉన్న ధాన్యం కొనుగోళ్లు, సేకరణ రవాణా తదితర అంశాలపై అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, కేంద్రాల నిర్వహకులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత మండలాల తహసీల్దారులు సంబంధిత శాఖ సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్రంలో నిరుద్యోగం రూపుమాపడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

**- ఇందుకోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి న పథకం రాజీవ్ యువ వికాస్.**

**- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 28,( నిజం చెబుతా%శీ% న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, లతో కలిసి హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ,యువకుల ఆర్థిక అభివృద్ధి,ఉపాధి కల్పన సంక్షేమ కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం రాజీవ్ యువ వికాసం అని ఇప్పటికే ప్రభుత్వం సూచించిన ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వే చేసి వెరిఫికేషన్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, మొదటి విడుతలో 50 వేల నుండి 1 లక్ష రూపాయల వరకు, సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, అట్టి ప్రొసీడింగ్స్ కాపీలు జూన్ 2 నుండి 9 వరకు అందచేయుటకు యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు,రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నుండి ప్రారంభమై సెప్టెంబర్ వరకు ఐదు విడతల్లో సుమారు 6250, కోట్ల నిధులతో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పన కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు, రాష్ట్రంలో నిరుద్యోగం రూపుమాపడానికి ప్రభుత్వ చిత్తశుద్ధితో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని అన్నారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖఅధికారులుఎం.నరసింహస్వామి, శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మూర్తి, పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టుల ఫోరం వాల్ పోస్టర్ ఇనగ్రేషన్ చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 28( నిజం న్యూస్) తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజితో ఉత్సవాల సందర్భంగా హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్న మహాసభకు హాజరుకావాలని వాల్ పోస్టర్లను నర్సంపేట గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి గారు ప్రారంభించి జర్నలిస్టులకు తెలంగాణ జర్నలిస్టుల ఫోరం బాధ్యులకు రజితోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పత్రిక, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు పాఠశాల ప్రహరీ గోడ కూలివేత



కొత్తగూడ మండల రిపోర్టర్ మే 28(నిజం న్యూస్).మంగళవారం కురిసిన వర్షాలకు కొత్తగూడ మండలం ఎదుళ్లపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాల ప్రహరీ గోడ కూలిపోయింది.ఎవరికి ప్రాణ నష్టం లేకపోవడం తో అక్కడ ఉన్న ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

# జిల్లా జాయింట్ సెక్రెటరీ బత్తుల కుమారస్వామినియామక పత్రం

## - నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్



తొర్రూరు మే 28(నిజం చెప్పుతాం)తొర్రూర్ డివిజన్ మే 28 బుధవారం మహబూబాబాద్ జిల్లా స్థానిక మున్సిపల్ కేంద్రం విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫీ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్, టీం సభ్యులు, కలిసి వెలికట్టకు చెందిన బత్తుల కుమారస్వామికి నేషనల్ హ్యూమన్ రైట్స్ మహబూబాబాద్ జిల్లా జాయింట్ సెక్రెటరీ సోషల్ సర్వీస్ నియమిస్తూ పత్రిక ప్రకటన తెలిపి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలలో అన్ని మండల కమిటీలు సమన్వయం మానవ హక్కుల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ప్రజల లో చేతన్యం తీసుకురావాలి అన్ని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమం లో తెలంగాణా రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాచర్ల శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా గోలపల్లి మహేష్, సోషల్ సర్వీస్ గార వీరాస్వామి, తొర్రూర్ డివిజన్ ప్రెసిడెంట్ పి రమేష్, తదితరులు పాలొగొన్నారు,

# గార్ల బిజెపి నూతన మండల కమిటీ ఏర్పాటు



గార్ల, మే 28, నిజం న్యూస్:- భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మహబూబాబాద్. జిల్లా అధ్యక్షులు. వల్లభ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రబారి యాప సీతయ్య ఆధ్వర్యంలో మే 28, న గార్ల మండలంలో బిజెపి పార్టీ కార్యాలయం లో గార్ల మండల అధ్యక్షులు, నక్క శివకృష్ణ బిజెపి పార్టీ మండల కమిటీ నీ ఏర్పాటు చేసి, నియామక ఉత్తర్వులను కమిటీ సభ్యులకు అందజేయడం జరిగినట్లు పార్టీ మండల ఉపాధ్యక్షులు బానోత్ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి దామర్ల సుభాష్, కార్యదర్శి గోనె సాయికృష్ణ, వీరియా నాయక్, గుగులోత్ గణేష్, గుగులోతు రాంబాబు, వీరస్వామి తో పాటు 35 మంది కార్యవర్గ సభ్యులతో, మండల కమిటీని ఏర్పాటుచేసి నియామక పత్రాలు అందజేసినట్లు నక్క కృష్ణ తెలిపినారు. ఈ కార్యక్రమంలో, పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి రావుక విమల కుమార్ జైన్, ఇల్లందుకో కన్వీనర్,తోడేటి నాగరాజు, గార్ల మండల కౌన్సిల్ మెంబర్, జంపాల శీను, మండల పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# వీర జవాన్ అజహర్ కు ఘన సన్మానం



బయ్యారం:మే. 28.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యార%శీ% మండలం ముస్తఫా నగర్ కు చెందిన షేక్ ఖాసిం,యాకుబి దంపతుల కుమారుడు వీర జవాన్ అజహోర్ కు ముస్తఫా నగర్ వాసుల ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా ముస్తఫా నగర్ కు చెందిన వివిధ కులాలకు సంబంధించిన మత పెద్దలు మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన అజహర్ త్యాగాలు మరువలేనివి అని, ఇలాంటి బిడ్డను కన్నా తల్లిదండ్రులు చాలా గొప్పవారని అని ముఖ్యంగా ఇలాంటి వీరుడు మన ముస్తఫా నగర్ బయ్యారం బిడ్డ కావడం మనందరికీ గర్వకారణం అని, ఇలాంటి బిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లిదండ్రులు చాలా అదృష్టవంతులని ,ఈ రోజు దేశము అంతా గర్వపడుతుందని వారు కొనియాడారు.ఈ సందర్భంగా ఆర్మీ సోల్జర్ అజహర్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొనడం, ఒక భారతీయుడుగా, బయ్యారం బిడ్డగా నాకు చాలా గర్వంగా ఉందని, మన ముస్తఫా నగర్ వాసులు సన్మానం చేయడం నాకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నాడు.ఈ కార్యక్రమంలో వివిధ కులాల మత పెద్దలు, మహిళలు, యూత్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం

ఏటూరునాగారం(ములుగు) మే28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోరాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో



5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్ సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, బి సి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేత...

## - మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 28 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ సరస్వతి పుత్రుల నిలయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు ఆధ్వర్యంలో టెట్ మరియు డిఎస్సీ పరీక్ష కోసం కోచింగ్ తీసుకుంటున్న 250 మంది అభ్యర్థులకు టెట్ మరియు డిఎస్సీ మెటీరియల్స్ ను క్యాంపు కార్యాలయంలో ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పది సంవత్సరాలు విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు నింపకుడా కాలయాపన చేశారని, కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆయన మండిపడ్డారు.పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు బిఇడి, డిఇడి పూర్తి చేసి టెట్ మరియు డిఎస్సీ కి కోచింగ్ తీసుకునేందుకు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకే టెట్ మరియు డిఎస్సీ కోసం





హైదరాబాద్ ఫ్యాకల్టీ చేత ప్రత్యేక ఉచిత కోచింగ్ ఇప్పించడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యావ్యవస్థ ను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తుందని, ఇప్పటికే ఒకసారి డిఎస్సీ నిర్వహించిందని ఆయన గుర్తు చేశారు. రానున్న టెట్ డిఎస్సీ పరీక్ష లో ఉత్తమ ఫలితాలు సాధించి, జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గుండా మనోహర్, నాయకులు అవేజ్ , సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఉమర్, అంజద్, ఖాజా పాషా, చర్ల శ్రీనివాసులు , లీడర్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..

## - కలెక్టర్ ఆదర్శ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 28 (నిజం చెపుతాం)బుధవారం ఉదయం శ్రీరంగాపూర్ మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు.ఇప్పటివరకు ఇంకా వరి కోతలు ప్రారంభించని రైతులు వెంటనే కోతలు ప్రారంభించి వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని, వర్షానికి వడ్లు తడిచిపోకుండా కప్పి ఉంచాలని తెలియజేశారు.లారీల కొరత లేదని, తేమ శాతం 17 వరకు ఉన్నా వెంటనే తూకం వేసి లారీల్లో ఎక్కించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. హమాలిల కొరత లేకుండా చూసుకోవాలని ధాన్యం తరలింపు వేగంగా జరగాలని సూచించారు. ఒక్క శేరిపల్లి గ్రామానికి , ఒకేరోజు 10 లారీలు



పెట్టడం జరిగిందని, అవసరమైతే ఇంకొన్ని లారీలు సమకూర్చుతామని రైతులకు భరోసా కల్పించారు.నైరుతి రుతుపవనాలు రాష్ట్రానికి 15 రోజులు ముందుగా రావడం వల్ల రైతులు కొంత ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ వాతావరణ మార్పు కు అనుగుణంగా రైతులు సైతం పంట కోతలు త్వరగా



ప్రారంభించి కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసే వరకు వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్ లు కప్పి ఉంచాలని రైతులను సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు,రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# లబ్ధిదారులకు జూన్ 2న లక్ష రూపాయల లోపు మంజూరు..

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 28 (నిజం చెపుతాం)బుధవారం రాజీవ్ యువ వికాసం పథకం అమలు, విధివిధానాలపై హైదరాబాద్ నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు జారీ చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో వారి సామర్థ్యం పై నమ్మకం పెట్టీ రాజీవ్ యువ వికాసం ద్వారా దాదాపు 650 కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆయా జిల్లాలో నియోజకవర్గాల వారీగా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా స్క్రూటినీ చేసిన అనంతరం జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంచార్జి మంత్రి ఆమోదంతో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు.వచ్చిన దరఖాస్తులను నాలుగు కేటగిరీలుగా విభజించి రూ. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు దరఖాస్తు చేసుకున్న వాటిని జూన్ 2 నుంచి 9వ తేది వరకు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించాలని చెప్పారు. మజురు పత్రాలు పొందిన లబ్ధిదారులకు జూన్ 20 వరకు శిక్షణ కార్యక్రమం



నిర్వహించి 30వ తేదీ వరకు గ్రౌండింగ్ అయ్యే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రూ. 1 లక్ష నుండి రెండు లక్షల వరకు జూలై మాసంలో, రూ. 2 లక్షల నుండి 3 లక్షల వరకు ఆగస్టు మాసం,3-4 లక్షల వారికి సెప్టెంబర్ మాసంలో ఇదే విధానంలో మంజూరు చేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు మొత్తం 134.93కోట్లు సబ్సిడీ రూపంలో మంజూరు కాగా 28110 దరఖాస్తులు వచ్చాయి. రాజీవ్ యువ వికాసం కింద వనపర్తి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు కలుపుకొని 50 వేల రూపాయల యూనిట్ల కొరకు 2777 యూనిట్లు మంజూరు



కాగా కేవలం 364 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అదేవిధంగా లక్ష రూపాయల యూనిట్లు 2045 మంజూరు కాగా కేవలం 796 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అత్యధికంగా 4లక్షల రూపాయల యూనిట్లు మంజూరు కొరకు 21227 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.మొదటి 50 నుండి లక్ష రూపాయల వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జూన్ 2 నాడు ఇచ్చేందుకు ప్రణాళికలు చేసినట్టు తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, మైనార్టీ కార్పొరేషన్ అధికారి అఫ్జలుద్దీన్ తదితరులు వి.సి లో పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 28 (నిజం చెవ్పుతాం)వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,వనపర్తి పట్టణ అభివృద్ధిలో భాగంగా 30వ వార్డులో నూతన సిసి రోడ్ల పనులను ప్రారంభించిన వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ రవి యాదవ్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య వాకిటి నారాయణ అనురాధ వనపర్తి పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎల్లయ్య ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ వసీం రవీందర్ కాజా బాబా శ్రీకాంత్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుంచి రెండో విడత భూ భారతి రెవెన్యూ సదస్సు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 28 (నిజం చెపుతాం)బుధవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పై తహశీల్దార్లు, డి.టి లు, ఆర్.ఐ.లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జూన్ ,3 నుండి 20 వరకు రెండవ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. రెవెన్యూ సదస్సులో చేయాల్సిన పనుల పై కలెక్టర్ వివరించారు. జూన్ 3 నుంచి జరిగే రెవెన్యూ సదస్సుకు మండలం నుండి రెండు బృందాలు ఏర్పాటు చేసుకొని రోజుకో గ్రామం గాని రెండు రోజులు ఒక గ్రామాన్ని సందర్శించి ఉదయం నుండి సాయంత్రం వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. భూ భారతి పై ప్రజలకు అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను సాధ్యమైనంత వరకు అక్కడే పరిష్కరించాలని సూచించారు.సదస్సుకు ఖాస్ర,



చేసాల,ఆర్. ఒ.ఆర్ , ఇతర భూ రికార్డులు వెంట తీసుకువెళ్లాలనీ సూచించారు.పార్ట్ బి కేసులు, ఆర్.ఎస్.ఆర్ కేసులు తప్పకుండా పరిశీలించాలని సూచించారు.సక్సెసేషన్, పెండింగ్ మ్యుటేషన్ వంటి కేసులు సాధ్యమైతే అక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.భూ భారతి రెవెన్యూ సదస్సులో ప్రజలకు అవగాహన కల్పించడమే



కాకుండా ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న కేసులు పరిష్కారం కావాలని సూచించారు.భూ భారతి చట్టం అమలు పైన కానీ షెడ్యూల్ విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు,ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసీల్దార్లు,డి టి లు, ఆర్.ఐ. లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 28 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన రసూల్ బాషా కుమారుడు సల్మాన్ హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స నిమిత్తం 35 వేల విలువైన ఎల్ఓసి ని వారి కుటుంబ సభ్యులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందించి, సల్మాన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**- యోగా మాస్టర్ బంకల సురేష్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 28 (నిజం చెపుతాం)అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రెండవ రోజు గోపాల్పేటలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో యోగ నేర్పించడం జరిగింది.హాస్పటల్ డాక్టర్,ఫార్మసిస్టు, ఏఎన్ఎం మరియు యోగా సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి ఫార్మసిస్టు సురేందర్,ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ త్వరగా పూర్తి చేయాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 28 (నిజం చెపుతాం)బుధవారం ఉదయం పెబ్బేరు తహసిల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణ పై సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు అయిన వాటిని త్వరగా గ్రౌండింగ్ అయ్యే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మండల అభివృద్ధి అధికారిని ఆదేశించారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత జాబితా పారదర్శకంగా ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు.పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణ పై చర్చిస్తూ రోడ్డు విస్తరణలో తొలగించాల్సిన ఇంటి నిర్మాణ యజమానులకు నోటీస్ లు జారీ చేసే నిర్మాణాలు తొలగించాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.వర్షాకాలం ప్రారంభం అయినందున దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఫ్రై డే డ్రై డే, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అవగాహన కొరకు గోడ పత్రికలు, కరదీపికలు ముద్రించి పంచాలని సూచించారు. తహసిల్దార్ ఎస్ .మురళి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ రోజా తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం హుండీ ఆదాయం ఒక కోటి 36 లక్షల రూపాయలు

మహాదేవపూర్ - కాళేశ్వరం (భూపాలపల్లి) మే 28 (నిజం చెపుతాం)కాళేశ్వరం ఆలయానికి సరస్వతి పుష్కరాలు 12 రోజులతో సహా మొత్తం 64 రోజులకు గాను 1,36,28,099 రూపాయల ఆదాయం వచ్చినట్లు హుండీల పర్యవేక్షణాధికారి నందనం కవిత తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, సహాయ కమీషనర్ ఆర్ సునిత పాల్గొన్నారు. గదుల ద్వారా 1,71,000, హెూమముల ద్వారా 1,23,000, శీఘ్రదర్శనం ద్వారా 5,60,000, ప్రసాదముల ద్వారా 138,36,552, హుండీల ఆదాయం 1,36,28,099, మొత్తం 2,83,18,651, మిశ్రమ బంగారు 15 గ్రాములు, మిశ్రమ వెండి 1-750 గ్రాములు వచ్చినట్లు పర్యవేక్షణాధికారి నందనం కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, పుష్కరాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఫస్ట్ సెమిస్టరు లో సత్తా చాటిన లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు...

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)మే 28..చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. నిజం చెపుతాం న్యూస్. బుధవారం ప్రకటించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో రామచంద్రపురం పట్టణం లయన్ జి. వి.రావు మోడరన్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించి మరోసారి సత్తా చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో తమ బి. ఎస్. సి, బి, కామ్ విద్యార్థులు అత్యధికమంది 8.5 నుంచి 9.5 మధ్యలో గ్రేడ్ పాయింట్స్ సాధించడం సంతోషదాయకమన్నారు. ప్రతి సెమిస్టర్ లో క్రమం తప్పకుండా తమ కాలేజీ విద్యార్థులు యూనివర్సిటీ టాపర్స్ గా నిలుస్తున్నట్లు గుర్తు చేశారు. అనంతరం మోడరన్ కాలేజీ అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ.... అత్యుత్తమ ఫలితాల సాధనకు మెరుగైన అకాడమిక్ ప్లానింగ్ తో బోధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు.



ఎన్.ఎస్.ఎస్.యూనిట్లను ప్రోత్సహిస్తున్నామన్నారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ విద్యార్థులు చురుగ్గా పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను మోడరన్ అధినేత జి. వి. రావు, ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు,డిగ్రీ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, డిగ్రీ సిబ్బంది అభినందించారు.

# గాంధీనగర్ పార్క్ వాకర్లకు దుర్గంధం పట్టించుకోని అధికారులు...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మే 28,-ప్రతిరోజు ఉదయం ఆరోగ్యం కాపాడుకోవాలని సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి పిలుపునిచ్చారు దీనికి ప్రతిగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనేక వేలు లక్షలు ఖర్చుచేసి అనేక విధాలుగా ప్రచారం చేస్తుంది కానీ అనేక సంవత్సరాలుగా కాకినాడ నగరంలో ప్రసిద్ధి చెందిన గాంధీనగర్ పార్క్ లో అనేకమంది విశ్రాంత ఉద్యోగులు యువత అలాగే వేసవి సెలవులు కావడంతో ఉదయాన్నే చిన్న పిల్లలు సేద తీరేందుకు వస్తూ ఉంటారు అటువంటి గాంధీ పార్క్ లో సెప్టిక్ ట్యాంక్ నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్న వాటిపై అనేకమంది వాకర్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో చాలామంది వాకర్లు పార్కులో కాకుండా పార్కు బయట వాకింగ్ చేసి వెళ్ళిపోతున్నారు కానీ రోడ్డుమీద వాకింగ్ చేసేటప్పుడు పెద్దవారికి ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు సమాధానం చెప్తారని విశ్రాంత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసి పరిసరాలని పరిశుభ్రంగా ఉంచి రాబోయే వర్షాకాలంలో ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూసి పిల్లలకు ఆట వస్తువులు కూడా ఏర్పాటు చేసి కొంతవరకు పాడైన వ్యాయామ పరికరాలను కూడా బాగు చేయాలని అధికారులను కోరుకుంటున్నారు .

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 28:- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ జి. బిందు మాధవ్ మరియు జిల్లా పోలీస్ అధికారులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా చిత్రపటాన్ని పుష్ప మాలాంకృతం చేసి, నివాళులర్పించి, వారి కీర్తిని ప్రస్తుతించి, వారు తెలుగు ప్రజలకు, రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం పరిపాలన అధికారి శ్రీమూర్తి,ఎఆర్ డీఎస్పీ శ్రీహరి రావు, జిల్లా కార్యాలయ వివిధ విభాగాల ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది మరియు పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.



# భారత్ లో స్టార్ లింక్ ప్లాన్లు, ధరలు ఇవేనా...?

ప్రముఖ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవల సంస్థ స్టార్‌లింక్, రాబోయే 12 నెలల్లో భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు ముమ్మరంగా సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే టెలికమ్యూనికేషన్ల విభాగం (డాట్) నుంచి ఆశయ పత్రం (లెటర్ ఆఫ్ ఇంటెంట్) అందుకున్న ఈ సంస్థ, అతి త్వరలోనే దేశంలో తన సేవలను ప్రారంభించనుంది. ముఖ్యంగా, అందుబాటు ధరలోనే, అంటే నెలకు సుమారు రూ.850కే, ఈ సేవలు లభించే అవకాశం ఉందని తెలుస్తుండటం ఆసక్తి రేపుతోంది.ఈ తొలిదశ ప్రయోగంలో భాగంగా ఎంపిక చేసిన కొన్ని పట్టణ ప్రాంతాల్లో సుమారు 30,000 నుంచి 50,000 మంది వినియోగదారులకు సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అవసరమైన అన్ని అనుమతులు లభించిన తర్వాత, 2027 నాటికి తమ బ్యాండ్‌విడ్త్‌ను 3 టీబీపీఎస్‌లకు విస్తరించి, దేశవ్యాప్తంగా మరిన్ని

# కాకినాడ సిటీలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



కాకినాడ, మే 28 (నిజం ప్రతినిధి)సినీ, రాజకీయ రంగాలలో ధ్రువతారగా వెలిగి తెలుగు వారి కీర్తిని దిగంతాలకు విస్తరించిన మహనీయుడు విశ్వవిఖ్యాత నట సర్వభూముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు గదులు సాయిబాబా, అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పంతాడి రాజు, మాజీ కార్పొరేటర్ పలివల రవి అనంతకుమార్ పేర్కొన్నారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 102 వ జయంతిని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయము, జిల్లా పరిషత్ సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జి జి హె నందు పెద్ద ఎత్తున పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంతచెరువు సెంటర్, దుమ్ములపేట, పరలోవపేట, సంజయ్ నగర్, కొత్తపేట కామేశ్వరి నగర్, పేర్రాజుపేట, ప్రెజర్ పేట, జై రామారావు పేట, భవనారాయణ సెంటర్ ల నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు స్థానిక నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటన సార్వభౌమునిగా అటు చలనచిత్ర సీమకు, తెలుగు నాటి రాజకీయ చైతన్యాన్ని తగిలించిన నాయకునిగా ఇటు రాజకీయ రంగానికి వన్నెతెచ్చిన తెలుగు వెలుగు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని, ప్రతి పేద కుటుంబానికి ఉండడానికి నీడ కట్టుకోవడానికి గుడ్డ, తినడానికి తిండి అందించాలని హాస్యంతో ఆనాడు తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రతి పేద వర్గానికి పంచము పథకాలు అందించిన మహనీయుడు శ్రీ నందమూరి తారక రామారావు గారిని, ఆయన ఆశయాలతో ఆయన అడుగుజాడల్లో నేడు చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద వర్గాలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చింతా పేర్రాజు, గుజ్జు లక్ష్మణరావు, బొబ్బిలి గోవిందు, ఎంఏ సయిద్, ఆరదాడి శివ, గెడ్డం పూర్ణచంద్రశేఖర్, పాలిక నాని, పసుపులేటి వెంకటేశ్వరరావు, మోసా పేతురు, కోపనాతి నాగ కుమారి, కొల్లు కుమారి, వడిశెల దాలమ్మా, వీరంరెడ్డి వెంకటలక్ష్మి శ్రీనివాస్, బత్తుల భవాని, గోపిశెట్టి బూరయ్య, పోలిపల్లి జగన్, బుంగ నాగరాజు, పిర్ల రాంబాబు, సంఘాని నాగూర్, మేడిశెట్టి చిన్ని, మల్లాడి లోవరాజు, కొలా ఎల్లారావు, షేక్ కసుమూరు, మాదే ఆంద్రియా, బొడ్డు సద్గురు, షేక్ అన్వర్, మద్దూరి బాలకృష్ణ, విస్సంశెట్టి బాబ్జి, పాలేపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వయించిన యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు.



శేరిలింగంపల్లి, మే 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ వైస్ ప్రెసిడెంట్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, అభిమానులు కాలనీవాసులు, అందరు అధిక సంఖ్యలో విచ్చేసి యువ నాయకునికి గజమాలతో సత్కరించి యువ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఉదయం నుండి ప్రారంభమైన అభిమానుల కోలాహలం తో డప్పు చప్పుళ్ళు, డీజే సౌండ్స్ తో భారీ క్రేన్ తో గజమాలతో సత్కరించి అనంతరం వేదిక వద్ద కి చేరిన రవియాదవ్ కి బి ఆర్ ఎస్ పార్టీనాయకులు, మహిళలు అభిమానులు ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బోకెలతో, పూలమాలలతో, శాలువా లతో సత్కరించి మొక్కలు, నోట్ బుక్ లు అందజేసి ఆయన నిండూ నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి అన్న సమారాధన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నేతలు వాలా హరీష్ రావు, గోపరాజు శ్రీనివాస్ రావు, కదిలింది రోజా, బి ఎస్. ఎన్ కిరణ్ యాదవ్, శ్రీకాంత్, ఎర్రబెల్లి సతీష్ రావు, మియాపూర్ కేసీఆర్, రాష్ట్ర యువనేత రవీందర్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, పాత్రికేయులు, ప్రజా సంఘాల నేతలు, పలు పార్టీలకు చెందిన సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ నా జన్మదిన సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్నానని తెలిపారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ ఆపాలి...

**- ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**- విద్య, వైద్య, ఆరోగ్య రంగాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచాలి.**

**- ప్రజారోగ్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిరం బ్యూరో( రామరాజు)మే 28:- ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ చేయడం తగదని, రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానం ఉపసంహరించుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు.మంగళవారం సాయంత్రం కాకినాడ యుటిఎఫ్ టీచర్స్ హెూం లో ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో "ప్రభుత్వ వైద్య కళాశాలలు - ప్రైవేటీకరణ" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజారోగ్య వేదిక నగర కన్వీనర్ పి. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు ముఖ్యవక్తగా హాజరై ప్రసంగించారు. గత ప్రభుత్వ కాలంలో జిల్లా కు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన నేపథ్యంలో 5 వైద్య కళాశాలలు ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం పి4 విధానం లో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నించడం ప్రమాదకరమన్నారు. ఇప్పటికే 70 శాతం వైద్యం, వైద్య పరీక్షలు ప్రైవేటు పరం కావడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వమే వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే వైద్యంలో నాణ్యత ప్రశ్నార్థకంగా మారుతోందని, అదేవిధంగా వైద్యం పూర్తిగా సరుకుగా మారిపోతుందన్నారు. అందువల్ల ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసే ప్రయత్నాలు విరమించుకోవాలన్నారు.ప్రముఖ వైద్యులు డా. గోపినాథ్ మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పి.హెచ్.సి., సి.హెచ్.సి. లలో సేవలు మెరుగుపరచడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ప్రైవేటుగా ప్రారంభమై ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. ఈ నేపథ్యాన్ని ప్రభుత్వం, సంబంధిత అధికారులు గమనించాలన్నారుప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ ఆపాలని, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్య, వైద్య, ఆరోగ్య రంగాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు.ఈ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ప్రజాసంఘాల నాయకులు జి. ప్రభాకర వర్మ, కె. సత్తిరాజు, ఎం.ఎ.స్వామి, చంద్రమళ్ళ పద్మ, జి. స్వామి నాయుడు, మహ్మద్ ఇబ్రహీం, కెవివి నగేష్, జివిస్ వర్మ, మలక వెంకట రమణ, పద్మనాభం, హరనాథ్, రామకృష్ణ, సూర్యనారాయణ, వెంకటేష్ , ఎ.ఆర్.సి. వర్మ, మేడిశెట్టి వెంకటరమణ తదితరులతో పాటు వైద్యులు, వైద్య ఆరోగ్య శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి దుంపల ప్రసాద్ ఆహ్వానం పలుకగా పలివెల వీరబాబు వందన సమర్పణ చేశారు.

# ఎన్టీఆర్ జీవితం స్ఫూర్తిదాయకం..

**- జేసీ రాహుల్ మీనా**

**- ఘనంగా ఎన్టీఆర్ జయంతి**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మే 28:-సినీ కళామతల్లి బిడ్డగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దివంగత డాక్టర్ నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) తెలుగు జాతికి, తెలుగు భాషకు చేసిన సేవలు ఎనలేనివని, ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కొనియాడారు. బుధవారం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం దివంగత ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కాకినాడ కలెక్టరేట్లోని వివేకానంద సమావేశ హాలులో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు సినీ, రాజకీయ జీవన ప్రస్థానంలోని విశేషాలను ప్రదర్శిస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను జేసీ, డీఆర్వో, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ ఇతర అధికారులతో కలిసి తిలకించారు.అనంతరం బాలభవన్ విద్యార్థులు ఆలపించిన మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాటతో కార్యక్రమం ప్రారంభం కాగా, నందమూరి తారక రామారావు నటించిన పౌరాణిక చిత్రాల్లోని ముఖ్య ఘట్టాలను డిఎస్పి రావు చేసిన ఏకపాత్రాభినయం అలరించింది. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ విద్యాభ్యాసం పూర్తయిన అనంతరం తనకు ఇష్టమైన నటనవైపు అడుగులు వేశారన్నారు. 1982లో రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి సంవత్సరం కాకుండానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిచి చరిత్ర సృష్టించారని ఆయన తెలిపారు. సినీ కళా పోషకుడిగా చలనచిత్ర రంగానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు అమూల్యమైన సేవలు అందించారని ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జేసీ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతిని కాకినాడ జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించి కరణాలు, మున్సిబుల వ్యవస్థలను తొలగించి నూతన మండల వ్యవస్థ ద్వారా రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేశారన్నారు. పేద ప్రజల సంక్షేమం లక్ష్యంతో కిలో రెండు రూపాయలకే బియ్యం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పేదల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఎన్టీఆర్ సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధి గదుల సాయిబాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, ఎన్టీఆర్ అభిమానులు, పాల్గొన్నారు.

# యోగాంధ్రలో సభ్యత్వ నమోదు లక్ష్యాలను చేరుకోవాలి..

**- జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**



బాపట్ల( నిజం చెపుతాం) యోగాంధ్ర కార్యక్రమాలు, సభ్యత్వ నమోదుపై జిల్లా మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు యోగాంధ్ర కార్యక్రమాలు బాపట్ల జిల్లాలో జయప్రదంగా నిర్వహించడానికి ట్రైనర్లకు సమర్థంగా శిక్షణలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. సభ్యత్వ నమోదు, ట్రైనర్ల శిక్షణ కార్యక్రమాలపై నిర్లప్తంగా ఉండరాదని ఆదేశించారు. జూన్ 21వ తేదీన మెగా డే నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లాలో ఆరు లక్షల 31,435 మందిని సభ్యులుగా చేర్చాల్సి ఉండగా ప్రస్తుతం ఒక లక్ష 21,213 మంది సభ్యులయ్యారన్నారు. సభ్యత్వ నమోదు జాప్యంపై మండల స్థాయిలోని అధికారులను ప్రశ్నించారు. 35 మంది యోగా గురువులను ఎంపిక చేశామన్నారు. యోగా గురువులు 180 మంది మాస్టర్ ట్రైనర్లకు జిల్లా స్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. మాస్టర్ ట్రైనర్లకు ఈ నెల 29 నుంచి జూన్ రెండో తేదీ వరకు శిక్షణలు కొనసాగుతాయన్నారు. మండల స్థాయిలో ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. తదుపరి సచివాలయాల సిబ్బందికి, సభ్యులుగా తమ పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ జూన్ 3 నుంచి 18వ తేదీ వరకు శిక్షణలు ఇవ్వాలని సూచించారు. జాతీయస్థాయి కార్యక్రమం విశాఖపట్నంలో నిర్వహిస్తున్నందున అక్కడకు వెళ్లే వారిని ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలో 477 గ్రామ, వార్డు సచివాలయాలు ఉన్నాయన్నారు. అందులో 3,500 మంది సచివాలయాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్కరూ 300 మందిని సభ్యులుగా చేర్చాలని ఆదేశించారు. మాస్టర్ ట్రైనర్లకు సచివాలయాల సిబ్బందిని మ్యాపింగ్ చేయాలన్నారు. వైద్య ఆరోగ్య, ఆయుష్, సెర్ప్, మెప్మా, పి ఆర్ అండ్ ఆర్ డి, క్రీడా ప్రాధికార సంస్థ, రవాణా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. అధికారులు, క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నా. యోగా డే ముగిసే వరకు బాపట్ల పట్టణంలో భావన్నారాయణ స్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న రథం బజారులో ప్రతిరోజు యోగా శిక్షణలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. పట్టణ కేంద్రాలు, మండలాలు, గ్రామాలలో జరిగే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు యోగాంధ్ర వెబ్ సైట్ లో ఉదయం 8:30 నుంచి 9:30 గంటల లోపు ఫోటోలు, వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వివిధ రకాల పోటీలు నిర్వహించాలన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియను ఈనెల 31వ తేదీన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జూన్ ఒకటో తేదీన ఆదివారం సెలవు దినం కావడంతో ముందు రోజు పింఛన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియపరచాలన్నారు. 30వ తేదీ రోజునే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేయాలన్నారు. పింఛన్ నగదు పంపిణీలో అక్రమాలకు పాల్పడినా, నగదు పక్కదారి పట్టినా సంబంధిత ఉద్యోగులను విధుల నుంచి తొలగించడం, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. పింఛన్ పంపిణీ ప్రక్రియ జిల్లాలో సజావుగా సాగేలా అధికారులు ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పి.డి. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, డిటిసి పరంధామరెడ్డి, ఎస్ఎస్ఏ ఏపీసీ నాగిరెడ్డి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కె పాల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జయంతి సందర్భంగా నందమూరి తారక రామారావుకి ఘన నివాళి..

**- కాకినాడ, ఎం.ఎస్.ఎన్. క్యాంపస్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం..**




కాకినాడ జిల్లా కాకినాడ నిజం బ్యూరో( రామరాజు) మే 28:-తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు, ప్రఖ్యాత రాజకీయ నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) గారి జయంతి ని పురస్కరించుకుని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్. క్యాంపస్, కాకినాడలో ఘనంగా నివాళుల కార్యక్రమం జరిగింది. ఆయన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ, "ఈ యొక్క ఎం ఎస్ ఎన్ విద్యా సంస్థ ను ప్రారంభం చేసిన ఘనత శ్రీ ఎన్టీఆర్ గారిదే. ఆయన ఆశయాలు, ప్రజాప్రేమ ఈ పీఠానికి ప్రేరణ. విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యారంగ అభివృద్ధికి బీజం వేసిన నేత ఆయన" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. పోచయ్య, డాక్టర్ మధుకుమార్, డాక్టర్ గోపీ, పి డి డాక్టర్ రామ్ గోపాల్, డాక్టర్ఎస్తేరు రాణి , ఎస్టాబ్లిష్మెంట్ విభాగం శ్రీనివాస్ , కరీం, సురేంద్ర తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.వారు ఎన్టీఆర్ జీవితం, సేవలు, సినీ రాజకీయ ప్రస్థానం గురించి ప్రస్తావిస్తూ, ఆయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..

**-కాకినాడ కలెక్టరేట్ లో ప్రత్యేకంగా పౌరాణిక, జానపద చిత్రాల్లోని సన్నివేశాల ఏకపాత్రాభినయం.**

**- సినీ, రాజకీయ విశేషాలతో కూడిన ప్రత్యేక ఫోటో గ్యాలరీ ప్రదర్శన.**





కాకినాడ, మే 28 (నిజం ప్రతినిధి):సినీ కళామతల్లి బిడ్డగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా స్వర్గీయ డా.నందమూరి తారక రామారావు తెలుగు జాతికి, తెలుగు భాషకు చేసిన సేవలు ఎనలేనివని, ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కొనియాడారు. బుధవారం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని కాకినాడ కలెక్టరేట్ లోని వివేకానంద సమావేశ హాలులో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు సినీ, రాజకీయ జీవన ప్రస్థానంలోని విశేషాలను ప్రదర్శిస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను జేసీ, డీఆర్వో, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ ఇతర అధికారులతో కలిసి తిలకించారు.అనంతరం బాలభవన్ విద్యార్థులు ఆలపించిన మా తెలుగు తల్లికి మల్లెపూదండ..పాటతో కార్యక్రమం ప్రారంభం కాగా, నందమూరి తారక రామారావు నటించిన పౌరాణిక చిత్రాల్లోని ముఖ్య ఘట్టాలను డి.ఎస్.పి.రావు చేసిన ఏకపాత్రాభినయం అలరించింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించిన నందమూరి తారక రామారావు విద్యాభ్యాసం పూర్తయిన అనంతరం తనకు ఇష్టమైన నటనవైపు అడుగులు వేశారన్నారు. అనతి కాలంలోనే చలనచిత్ర రంగంలో ప్రవేశించి తన నటన నైపుణ్యంతో విశ్వవిఖ్యాత, నటసార్వభౌమునిగా పేరు సంపాదించారని ఆయన కోనియాడారు. అంత మాత్రమే కాకుండా 1982లో రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రత్యేకంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి సంవత్సరం కాకుండానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిచి చరిత్ర సృష్టించారని ఆయన తెలిపారు. సినీ కళా పోషకుడిగా చలనచిత్ర రంగానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు అమూల్యమైన సేవలు అందించారని ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జేసీ తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతిని కాకినాడ జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. చలనచిత్ర రంగానికి సంబంధించి పౌరాణిక, జానపద, సాంఘిక పరమైన ఎన్నో చిత్రాల్లో నటించి తన నటనా నైపుణ్యానంతో ఆంధ్రలోకాన్ని అంతటిని అలరించారని ఆయన తెలిపారు. అదేవిధంగా రాజకీయ నేతగా పెను సంచనాలు సృష్టించి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించి కరణాలు, మున్సిబుల వ్యవస్థలను తొలగించి నూతన మండల వ్యవస్థ ద్వారా రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేశారన్నారు. పేద ప్రజల సంక్షేమం లక్ష్యంతో కిలో రెండు రూపాయలకే బియ్యం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పేదల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఎన్టీఆర్ సంపాదించుకున్నారన్నారు. ఆయన జన్మదినాన్ని ప్రభుత్వం అధికారికంగా చేయడం ముదావహమని డీఆర్వో తెలిపారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధి గదుల సాయిబాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, ఎన్టీఆర్ అభిమానులు, పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై విచారణ.. జూన్ 5న కమిషన్ ముందుకు కేసీఆర్

పలు దఫాలుగా రిటైర్డ్ ఇంజనీర్లు, న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపి, వారి సలహాలు స్వీకరించిన అనంతరం జూన్ 5వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆయన నిర్ణయించినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి.మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ ఇప్పటికే వందకు పైగా అధికారులు, ఇతర వ్యక్తులను విచారించింది. వారిలో చాలామంది, అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాల ప్రకారమే తాము నడుచుకున్నామని కమిషన్‌కు తెలియజేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీశ్ రావు, ఈటల రాజేందర్‌లకు కమిషన్ ఇటీవల నోటీసులు జారీ చేసి, వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. హరీశ్ రావు, ఈటల రాజేందర్ విచారణకు హాజరవుతామని ఇప్పటికే స్పష్టం చేయగా, కేసీఆర్ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. గతంలో విద్యుత్ అవకతవకలపై నియమించిన కమిషన్ నోటీసులిచ్చినప్పుడు కేసీఆర్ న్యాయస్థానాలను ఆశ్రయించి, సుప్రీంకోర్టు నుంచి ఊరట పొంది విచారణకు హాజరుకాని నేపథ్యంలో కాళేశ్వరం కమిషన్ విషయంలో ఆయన వైఖరిపై సందిగ్ధత ఏర్పడింది.అయితే, ఈసారి విచారణకు హాజరు కావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆయన ఇప్పటికే రెండుసార్లు ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో మాజీ మంత్రి హరీశ్ రావుతో, ఒకసారి కేటీఆర్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. కమిషన్ నోటీసులకు ఎలా స్పందించాలి? విచారణ సమయంలో అడిగే ప్రశ్నలకు మౌఖికంగానా లేక లిఖితపూర్వకంగానా.. ఎలా సమాధానాలు ఇవ్వాలనే అంశాలపై వారు సమాలోచనలు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, ఇప్పటికే కమిషన్ విచారణకు హాజరైన రిటైర్డ్ ఇంజనీర్లతోనూ కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారని తెలిసింది.

## అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే రిజర్వేషన్లు

చదువుకు ఉన్న ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, "చాలామంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు, చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది" అని సీఎం అన్నారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలు, అసమానతలను నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కోఠిలోని మహిళా కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి గౌరవించుకున్నామని గుర్తుచేశారు.కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే, వారు చదువుకునే పరిసరాలు, మౌలిక సదుపాయాలు కూడా అంతే ముఖ్యమని సీఎం వ్యాఖ్యానించారు.గత పాలకుల వైఖరిని విమర్శిస్తూ, "ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు చదువులు వద్దని, వారు కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారు. దళితులు, బీసీలు గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్టుగా మాజీ సీఎం వ్యవహరించారు" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు.తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించిన యువత ఆశలపై గత ప్రభుత్వం నీళ్లు చల్లిందని ఆయన విమర్శించారు. "మాజీ ముఖ్యమంత్రి తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అయినప్పటికీ, ఇంకా లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయకుండా కొందరు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. "నోటికాడికి వచ్చిన ముద్ద లాక్కున్నట్టుగా కేసులు వేస్తున్నారు. ఆరు నెలలు కూడా విరామం లేకుండా వాళ్ల ఉద్యోగాలు భర్తీ చేసుకుంటున్నారు. విద్యార్థులకు మాత్రం సంవత్సరాల తరబడి ఉద్యోగాలు ధక్కకుండా చేస్తున్నారు" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అడ్డుకుంటున్న వారిని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.

# సామాజిక సమస్యగా మారిన పశువుల సంచారం

**- అవస్థలు పడుతున్న ప్రజలు**

**- చేతులెత్తేసిన కార్పొరేషన్ అధికారులు**

**- పిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**



మచిలీపట్నం, మే 28,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో కృష్ణా జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నంలో పశువుల సంచారం పెద్ద సామాజిక సమస్యగా మారింది.పట్టణంలోని రహదారులపై విచ్చల విడిగా సంచరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.పట్టణంలో పశువుల సంచారం ఎక్కువే.పట్టణంలో ఎక్కడ చూసినా వీటి సంచారం దాదాపు కనపడుతుంది.వీటిని నియంత్రించటానికి కార్పొరేషన్ అధికారులు చేపట్టిన చర్యలు ఏమాత్రం సరిపోవటంలేదు.ప్రధాన రహదారులతో పాటు,అంతర్గత రహదారుల్లో సైతం ఇవి ఎక్కువగానే కనిపిస్తాయి.ఒక్కొక్క సారి ట్రాఫిక్ ఇబ్బందులు కూడా ఎదురవుతున్న సందర్భాలు కూడా చోటు చేసుకున్నాయి.దర్జాగా రోడ్లపై సంచరిస్తూ అటు వాహన దారులకు,ఇటు పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.వీటి కారణంగా కొన్ని సందర్భాల్లో వాహన దారులు కొంత మంది ప్రమాదాలకు గురయిన సంఘటనలు వున్నాయి.ప్రధానంగా పట్టణంలో గొడుగు పేట, రాజు పేట,చల్లారాస్త సెంటర్, గాంధి. బొమ్మ శివాలయం,ఈడేపల్లి,చిలకలపూడి,రామానాయుడు పేట, బుట్టాయిపేట,ఇంగ్లీషు పాలెం,పోర్టు రోడ్డు,తదితర ప్రాంతాలలో పశువుల సంచారం ఎక్కువగా కనిపిస్తోంది.ప్రధానంగా పశువుల యజమానులు వీటిని ఉపయోగించుకొని తిరిగి రోడ్ల పైకి వదిలేస్తున్నారు.వక ప్రక్క గేదెలు,మరోప్రక్క ఆవులు సంచరిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి.అనేకమార్లు వీటి గురించి కార్పొరేషన్ అధికారులకు పిర్యాదు చేసినా ఫలితం వుండటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కానీ వీటి నియంత్రణకు కార్పొరేషన్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవటం లేదన్న అపవాదు లేకపోలేదు.వాస్తవంగా కార్పొరేషన్ అధికారులు కొన్నిసార్లు చర్యలు తీసుకున్న సందర్భాలు వున్నాయి.కానీ రాజకీయ పరమైన జోక్యాలు కారణంగా అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకున్నారు.దీనివల్ల ఎటువంటి ప్రయోజనం కలగలేదు.హెచ్చరికలకు,ప్రకటనలకు మాత్రమే అధికారులు పరిమితమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగేలాగ రోడ్లపై కట్టేయటం వంటి పనులు పశువుల యజమానులు చేస్తుండటం పెద్ద తల నెప్పిగా మారింది.వక విధంగా ఇది సామాజిక సమస్యగా మారింది. అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా కూడా చేసేది ఏమి లేక అటు ప్రజా ప్రతినిధులు,ఇటు అధికారులు చేతులెత్తేశారు.దానికి తోడు కొన్ని సందర్భాల్లో పోలీస్ శాఖ కూడా చొరవ చూపింది.కానీ వీరి చర్యలు కూడా నామమాత్రంగానే వుండటంతో ప్రజలు పెదవి విరుస్తున్నారు.పటిష్ట మైన ప్రణాళిక లేకపోవడం,కఠిన చర్యలు తీసుకోక పోవడం,రాజకీయ ఒత్తిళ్ళకు లొంగిపోవటం,చిత్తశుద్ధి అంత కంటే లేకపోవటం వంటి కారణాల వళ్ళ పశువుల సంచారంను అరికట్ట లేక పోతున్నారు.అంతేకాకుండా రహదారులపై పశువులను సంభందిత యజమానులు కట్టివేయటం పట్ల కొందరు ప్రజలు ప్రశ్నించక పోలేదు.ప్రశ్నించిన వారికి నిర్లక్ష్యమైన సమాధానాలే వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.దశాబ్దాల తరబడి పట్టణంలో ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు.దీనిని పరిష్కరించటానికి అధికారులు చొరవ చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఐతే పోలీస్ శాఖ,కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశాలు వున్నాయి.లేకపోతే యథాప్రకారం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు.

## మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్.. వెయ్యిమంది సామాన్యులకు ఆహ్వానం

హైదరాబాద్ మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వనుంది. మిస్ వరల్డ్ 2025 పోటీల తుది ఘట్టం నగరంలోని హైటెక్స్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుండగా, ఇప్పటికే నాలుగు ఖండాలకు చెందిన 40 దేశాల నుంచి ప్రతినిధుల ఎంపిక పూర్తయింది. వచ్చే ఆదివారం సాయంత్రం జరిగే ఈ ఫైనల్స్ కోసం ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.ఈ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం ఆయన సైబరాబాద్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, పర్యాటక శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తుది పోటీలు హైటెక్స్‌లోని హాల్ నంబర్ 4లో జరుగుతాయని తెలిపారు. సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమై రాత్రి 9:20 గంటలకు ముగిసే ఈ కార్యక్రమానికి సుమారు 3500 మంది కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం హైటెక్స్‌లో ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు జయేశ్ రంజన్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ఈ అంతర్జాతీయ వేడుకలో కేవలం ప్రముఖులే కాకుండా సాధారణ ప్రజలకు కూడా భాగస్వామ్యం కల్పిస్తున్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించగా సుమారు 7500 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో దాదాపు వెయ్యి మందికి అవకాశం కల్పించనున్నట్లు జయేశ్ రంజన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, బాలీవుడ్, టాలీవుడ్ సినీ ప్రముఖులను ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచినట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కూడా ఈ వేడుకకు హాజరుకానున్నారు.

## అమెరికాలో కరోనా కొత్త వేరియంట్ కలకలం.. వేగంగా వ్యాప్తి!

అమెరికాలో కరోనా కొత్త వేరియంట్ వెలుగులోకి వచ్చింది. %చీదీ%.1.8.1గా గుర్తించిన ఈ వేరియంట్ చైనాలో వేగంగా వ్యాపిస్తోంది. ఈ వేరియంట్ తో ఆసుపత్రులలో చేరుతున్న బాధితుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుతం ఈ వేరియంట్ అమెరికాలో కూడా వ్యాపిస్తున్నట్లు సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) వెల్లడించింది. న్యూయార్క్ నగరంతో పాటు పలు రాష్ట్రాల్లో ఈ కొత్త వేరియంట్ కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది మార్చి చివరి నుంచి ఏప్రిల్ ఆరంభం మధ్యకాలంలో కాలిఫోర్నియా, వాషింగ్టన్ స్టేట్, వర్జీనియా, న్యూయార్క్ విమానాశ్రయాలకు వచ్చిన అంతర్జాతీయ ప్రయాణికులలో %చీదీ%.1.8.1 వేరియంట్‌ను తొలిసారిగా గుర్తించారు. ఆ తర్వాత ఒహాయో, రోడ్ ఐలాండ్, హవాయి రాష్ట్రాల్లోనూ మరిన్ని కేసులు బయటపడ్డాయి.అమెరికాలో ప్రస్తుతానికి ఈ కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ, చైనా మరియు ఆసియాలోని కొన్ని ప్రాంతాలలో వేగంగా వ్యాపిస్తుండడం ఆందోళన కలిగిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హాంగ్‌కాంగ్‌లో గత నెల రోజులుగా కరోనాతో ఆసుపత్రిలో చేరుతున్న వారి సంఖ్య, అత్యవసర చికిత్సల సంఖ్య పెరిగిందని చెప్పారు. ముఖ్యంగా వృద్ధులలో ఇది ఎక్కువగా కనిపిస్తోందని న్యూయార్క్ పోస్ట్ నివేదించింది. కేవలం నాలుగు వారాల్లోనే హాంగ్‌కాంగ్‌లో ఈ వేరియంట్ కారణంగా 81 తీవ్రమైన కేసులు, 30 మరణాలు నమోదయ్యాయని, వీరిలో ఎక్కువ మంది 65 ఏళ్లు పైబడినవారేనని తెలుస్తోంది. చైనాలో కూడా ఇటీవలి వారాల్లో కరోనాతో ఆసుపత్రిలో చేరుతున్న వారి సంఖ్య రెట్టింపు అయింది.అయితే, చైనా అధికారులు మాత్రం ఈ వేరియంట్ తీవ్రతను తక్కువ చేసి చూపుతున్నారు. ఇది పాత వేరియంట్ల కంటే ప్రమాదకరమైనది కాదంటున్నారు. అమెరికా ఆరోగ్య నిపుణులు మాత్రం జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## కేసీఆర్ తో మరోసారి భేటీ అయిన హరీశ్ రావు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ జారీ చేసిన నోటీసుల గురించి చర్చించినట్లు సమాచారం.కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, ఈ నెల 20న కేసీఆర్, హరీశ్ రావులతో పాటు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా నోటీసులు పంపింది. పదిహేను రోజుల్లోగా కమిషన్ ముందు హాజరు కావాలని ఆ నోటీసుల్లో ఆదేశించింది. ఈ నేపథ్యంలో, మే 22న హరీశ్ రావు, కేసీఆర్‌తో సుమారు మూడున్నర గంటల పాటు చర్చలు జరిపారు. ఈ నోటీసుల వల్ల తలెత్తే రాజకీయ, చట్టపరమైన పరిణామాలపై వారు కూలంకషంగా చర్చించినట్లు తెలుస్తోంది.కమిషన్ ముందు హాజరు కావాలా లేక చట్టపరమైన చర్యలు తీసుకోవాలా అనే అంశంపై వారు సమాలోచనలు జరిపినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

## మరోసారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండో రోజు సమావేశాల్లో ఆయనను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పార్టీ అధ్యక్ష పదవికి చంద్రబాబు ఒక్కరే నామినేషన్ వేశారు. దీంతో ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు.కాగా, చంద్రబాబు 1995లో తొలిసారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి గడిచిన మూడు దశాబ్దాలుగా ఆ పదవిలో కొనసాగుతున్నారు. 2014 రాష్ట్ర విభజన వరకు పార్టీ అధ్యక్షునిగా ఉన్న ఆయన.. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.చంద్రబాబుకు పార్టీపై ఉన్న పట్టుదల, ప్రజల సమస్యలపై ఆయన చేస్తున్న కృషి, నాయకత్వ నైపుణ్యం ఇలా పలు అంశాలు ఆయనను మరోసారి అగ్రస్థానానికి చేర్చాయి. ఈ ఎన్నిక ద్వారా ఆయన నాయకత్వానికి పార్టీలో మద్దతు మరోసారి స్పష్టమైంది.